జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 260 విశాఖపట్నం | శనివారం 20 మే 2023 | 8 పేజీలు | వెల : 5.00







## ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా..

## ఆకుల వెంటక శేషసాయి




అమరావతి: ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆకుల వెంకట శేషసాయి నియామకం అయ్యారు. ఇక్కడ పనిచేసిన జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా.. దేశ అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తిగా వెళ్లడంతో ఆయన ప్లేస్?లో వెంకట శేషసాయిని కేంద్ర న్యాయశాఖ నియమించింది. ఇక.. ప్రశాంత్?కుమార్?తో పాటు సీనియర్ అడ్వొకేట్ కేవీ విశ్వనాథన్ కూడా సుప్రీంకోర్టు జడ్జిగా వెళ్లారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ వారితో ప్రమాణ స్వీకారం చేయించిన విషయం తెలిసిందే.ఇక.. సుప్రీంకోర్టులో పని చేయాల్సిన మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 34 కాగా, ఇద్దరు న్యాయమూర్తులు జస్టిస్ దినేష్ మహేశ్వరి, జస్టిస్ ఎం ఆర్ షా.. ఈ మధ్యనే పదవీ విరమణ చేశారు. దీంతో ఈ సంఖ్య 32కు పడిపోయింది. ఈ క్రమంలో వారిద్దరి ఖాళీలను జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, కేవీ విశ్వనాథన్‌తో భర్తీ చేసింది సుప్రీంకోర్టు.కాగా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా బదిలీ చేస్తూ, సీనియర్ అడ్వొకేట్ కేవీ విశ్వనాథన్‌ను న్యాయమూర్తిగా ఎలివేట్ చేస్తూ ఇటీవలే సుప్రీంకోర్టు కొలీజియం ఈ నెల 16వ తేదీన కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులను పంపించింది. సీజేఐ డీవై చంద్రచూడ్ సారథ్యంలో జస్టిస్ ఎస్‌కే కౌల్, జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ సంజీవ్ ఖన్నాతో కూడిన కొలీజియం పంపించిన ఈ సిఫారసులను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ యధాతథంగా ఆమోదించింది.

## అభిషేక్ బెనర్జీకి సీబీఐ సమన్లు


కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో స్కూలు ఉద్యోగాల కుంభకోణంలో తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, డైమండ్ హార్బర్ పార్లమెంటు సభ్యుడు అభిషేక్ బెనర్జీకి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ శుక్రవారంనాడు సమన్లు పంపింది. శనివారం ఉదయం 11 గంటలకు తమ ముందు విచారణకు హాజరుకాలని ఆదేశించింది. ఈ విషయాన్ని అభిషేక్ బెనర్జీ ధ్రువీకరించారు. సీబీఐ విచారణకు తాను పూర్తిగా సహకరిస్తానని చెప్పారు."ఈనెల 20వ తేదీన విచారణకు రావాలని సీబీఐ జారీ చేసిన సమన్లు అందాయి. కనీసం ఒకరోజు ముందైనా నోటీసు ఇచ్చి ఉండాల్సింది. అయినా సరే సమన్లకు కట్టుబడి ఉంటాను. విచారణకు పూర్తిగా సహకరిస్తాను" అని అభిషేక్ బెనర్జీ ఓ ట్వీట్‌లో తెలిపారు. తృణమూల్ కాంగ్రెస్ పశ్చిమబెంగాల్‌లో రెండు నెలల పాటు చేపట్టిన మెగా ఈవెంట్ 'జన్ సంజోగ్ యాత్ర'కు అభిషేక్ బెనర్జీ సారథ్యం వహిస్తున్నారు.

## పథకాలకు వాలంటీర్లే బ్రాండ్ అంబాసిడర్లు: జగన్




విజయవాడ: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సంక్షేమ సారథులు వాలంటీర్లేనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన 'వాలంటీర్లకు వందనం' కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 25 రకాల ప్రభుత్వ పథకాలకు వాలంటీర్లే బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్నారని చెప్పేందుకు గర్వపడుతున్నానన్నారు. ప్రభుత్వ ఉద్యోగం కాకపోయినా కేవలం సేవ చేయాలనే తపనతో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని సీఎం ప్రశంసించారు. ఉత్తమ సేవలు అందించిన గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ప్రదానం చేసి సత్కరించారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మంత్రులు ఆదిమూలపు సురేష్, కారుమూరి నాగేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

## మధ్య ఆసియా అభివృద్ధికి నూతన ప్రణాళిక : జిన్‌పింగ్




బీజింగ్ : మధ్య ఆసియా ప్రాంత అభివృద్ధికి చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ శుక్రవారం నూతన ప్రణాళికను ప్రవేశపెట్టారు. సాంప్రదాయక రష్యా ప్రభావిత ప్రాంతాల్లోనూ వాణిజ్యాన్ని బలోపేతం చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించనున్నట్లు తెలిపారు. కజికిస్తాన్, కిర్గిస్తాన్, తజికిస్తాన్, టర్కిమెనిస్తాన్, ఉజ్బెకిస్తాన్‌లతో అభివృద్ధి వ్యూహాలను సమన్వయం చేసేందుకు, ఆధునీకరణకు చైనా సిద్ధంగా ఉందని అన్నారు. చైనా-మధ్య ఆసియా సదస్సులో జిన్‌పింగ్ పేర్కొన్నారు. ఈ మేరకు వాయువ్య చైనాలోని జియాన్ నగరంలో జరిగిన చైనా – మధ్య ఆసియా శిఖరాగ్ర సదస్సులో జిన్‌పింగ్ పేర్కొన్నారు. ఆరు ప్రాంతాల అభివృద్ధి, పునరుత్తేజం పొందేందుకు, ప్రాంతీయ శాంతి మరియు స్థిరత్వాన్ని అందించేందుకు బలమైన సానుకూల శక్తిని అందించేందుకు ఈ సదస్సు కొత్త ఉత్సాహం నింపిందని అన్నారు. చైనా, మధ్య ఆసియాదేశాలు సార్వభౌమాధికారం, స్వతంత్రత, జాతీయ గౌరవం, దీర్ఘకాల అభివృద్ధి కోసం బలమైన మరియు స్పష్టమైన మద్దతు అందించాలని అన్నారు. చైనా ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందాలను కూడా పొడిగిస్తుందని, ఈ ప్రాంతంతో సరిహద్దు సరుకు రవాణాను మరింత పెంచుతుందని అన్నారు. దీంతో మరిన్ని ఉద్యోగాలకల్పనతో పాటు గిడ్డంగుల నిర్మించవచ్చని చెప్పారు. అలాగే పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక రైలు సేవలను ప్రారంభించేందుకు మధ్య ఆసియాలోని చైనా నిధులతో వ్యాపారాలను ప్రోత్సహిస్తుందని అన్నారు. మధ్య ఆసియా అభివృద్ధి కోసం సహకారం అందించడంతో పాటు ఆ దేశాలకు మొత్తం 26 బిలియన్ యువాన్లు (3.8 బిలియన్ డాలర్లు) పెట్టుబడి, సాయం అందిస్తుందని అన్నారు. చైనా, మధ్య ఆసియాల మధ్య వాణిజ్యం గతేడాఇ రికార్డు స్థాయిలో 70 బిలయన్ డాలర్లను తాకింది. చైనా, మధ్య ఆసియాల మధ్య గ్యాస్ పైప్‌లైన్‌కు సంబంధించిన లైన్ డి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని జిన్‌పింగ్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య గ్యాస్, చమురు వాణిజ్యాన్ని పెంచుకోవాలని, ఇంధన సహకారాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు.

## పొత్తులు ఉంటాయి.. ఎవరితో అనేది అధిష్ఠానం నిర్ణయిస్తుంది: పురంధేశ్వరి





అమరావతి: ఎన్నికల సమయంలో పొత్తులపై నిర్ణయం తీసుకుంటామని మాజీ కేంద్ర మంత్రి , బీజేపీ సీనియర్ నేత పురంధేశ్వరి చెప్పారు. పొత్తులపై కేంద్ర నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని పురంధేశ్వరి ఆమె స్పష్టం చేశారు. గన్నవరంలో నేడు జరిగిన రాష్ట్ర స్థాయి బిజెపి కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులను జాతీయ నాయకులకు వివరిస్తున్నామన్నారు. పార్టీ అంతర్గత చర్చలను మీడియాకు తాను చెప్పలేనన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందన్నారు. అన్ని రంగాల్లో వైసీపీ సర్కార్ వైఫల్యం చెందిందని ఆమె విమర్శించారు. జగన్ సర్కార్ పై చార్జిషీట్లు నిర్వహిస్తున్న విషయాన్ని పురంధేశ్వరి తెలిపారు. గ్రామం నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రభుత్వ అవినీతిపై చార్జిషీట్ విడుదల చేస్తున్నామన్నారు.జగన్ సర్కార్ పై ఏ వర్గం కూడా సంతృప్తిగా లేదనేది వాస్తవమన్నారు. వచ్చే ఎన్నికలలో జగన్ ఇంటికి వెళ్లడం ఖాయమన్నారు..

## బిజెపికి ఓటమి భయం పట్టుకుంది : తేజస్వీయాదవ్



పాట్నా : కర్నాటకలో అపజయం పాలవడంతో బిజెపికి ఓటమి భయం పట్టుకుందని బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ విమర్శించారు. ఉద్యోగాల కోసం భూములు కేసులో తన తల్లి రబ్రీదేవిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) ప్రశ్నించడంపై శుక్రవారం ఆయన స్పందించారు. ఈ ఘటన రాజకీయాలతో ముడిపడి ఉందని, ముఖ్యంగా గతవారం కర్ణాటకలో బిజెపి ఓటమి పాలవడంతో వచ్చే ఏడాది జరగనున్న బీహార్ ఎన్నికల్లో పరాజయం పాలవుతామని భయపడుతోందని మండిపడ్డారు. తన తల్లిని విచారిస్తారని తమకు తెలుసునని, కర్ణాటక తర్వాత బీహార్ అంటే భయపడి బిజెపి తమను టార్గెట్ చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తనను కూడా కేసులో ఇరికించవచ్చని, తాను భయపడేది లేదని స్పష్టం చేశారు. ఉద్యోగాల కోసం భూమి కుంభకోణంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసులో బీహార్ మాజీ ముఖ్యమంత్రి రబ్రీదేవిని గురువారం ఈడి ఢిల్లీలో సుమారు ఐదు గంటల పాటు ప్రశ్నించింది. అక్రమ నగదు లావాదేవీల నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ) కింద రబ్రీదేవి వాంగ్మూలాన్ని నమోదు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ కేసుకు సంబంధించి రబ్రీదేవితో పాటు ఆమె కుమారుడు, బీహార్ డిప్యూటీ ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్, కుమార్తెలు మీసా భారతి, చందా యాదవ్, రాగిణీ యాదవ్‌లను గతంలో ఈడి విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే.

## ప్రపంచవ్యాప్తంగా పడిపోతున్న నీటిశాతం



న్యూఢిల్లీ : పర్యావరణ మార్పులతో ప్రపంచంలో నీటివనరులు అడుగంటుతున్నాయని ఓ అధ్యయనం తేల్చింది. దీంతో భవిష్యత్తులో మానవ అవసరాలతో పాటు వ్యవసాయం, జల విద్యుత్తుపై తీవ్ర ప్రభావం పడనుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ప్రపంచంలోని సగానికి పైగా అతిపెద్ద సరస్సులు, రిజర్వాయర్లలో నీటి శాతం క్షీణిస్తోందని, 1990ల ప్రారంభం నుండి ఈ తగ్గుదల నమోదవుతోందని తెలిపింది. ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన మంచి నీటి వనరులైన కాస్పియన్ సముద్రం (యూరప్, ఆసియాల మధ్యనున్న) నుండి టిటికాకా సరస్సు (దక్షిణ అమెరికా) వరకు సుమారు 3 దశాబ్దాలుగా ఏడాదికి సుమారు 22 గిగాటన్నుల పరిమాణంలో నీరు తగ్గిపోతున్నట్లు పేర్కొంది. ఇది అమెరికాలోని అతిపెద్ద రిజర్వాయర్ లేక్ మీడ్ కంటే 17 రెట్లు అధికం. ప్రపంచవ్యాప్తంగా 53 శాతం సరస్సులు 1992 నుండి 2020 వరకు క్షీణత నమోదైందని తెలిపింది.అంతర్జాతీయ అధ్యయన వేత్తల బృందం చేపట్టిన ఈ అధ్యయనం సైన్స్ జర్నల్‌లో ప్రచురితమైంది. 1992 మరియు 2020ల మధ్య సేకరించిన శాటిలైట్ ఇమేజ్ సమాచారం ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. సుమారు రెండు వేల పెద్ద సరస్సుల ఉపగ్రహ కొలతలను, జలసంబంధ నమూనాలతో అంచనా వేశారు. మానవ అపరిమిత వినియోగం కారణంగా ఆసియాలోని అరల్ సముద్రం మరియు మధ్యప్రాచ్యంలోని డెడ్‌సీలు ఎండిపోయినట్లు తెలిపింది. అలాగే ఆఫ్ఘనిస్తాన్, ఈజిప్ట్ మరియు మంగోలియాల్లో అధిక ఉష్ణోగ్రతల కారణంగా సరస్సులు ఎండిపోయినట్లు వెల్లడించింది.

## విచారణకు హాజరు కాలేను..: అవినాష్ రెడ్డి



కర్నూల్ : నేటి ఉదయం అస్వస్థతకు గురైన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తల్లి వైఎస్ లక్ష్మిని చికిత్స కోసం కర్నూల్ లోని విశ్వభారతి ఆసుపత్రిలో చేర్పించారు.అంతకు ముందు హైదరాబాద్ కు అంబులెన్స్లో బయలుదేరిన ఆమెను అనంతపురం జిల్లా తాడిపత్రిలో పరామర్శించి అదే అంబులెన్స్ లో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హైద్రాబాద్ కు బయలుదేరారు. అయితే మార్గమధ్యలోఆమను కర్నూల్ లోని విశ్వభారతి ఆసుపత్రిలో చేర్పించారు. కర్నూల్ ఆసుపత్రి వైద్యులు వైఎస్ లక్ష్మికి చికిత్స అందిస్తున్నారు. తల్లితో పాటు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కూడా ఉన్నారు. శుక్రవారం కావడంతో వైఎస్ అవినాష్ రెడ్డి తల్లి లక్ష్మి ఉపవాస దీక్షలు ఉన్నాయి.. ఉదయం నుంచి ఏమీ తీసుకోకపోవడంతో అస్వస్థతకు గురయ్యారు. ఇంట్లో కళ్తు తిరిగి పడిపోవడంతో పులివెందులలోని దినేష్ ఆసుపత్రిలో చేర్పించారు. ఈ ఆసుపత్రిలో చికిత్స అందించిన తర్వాత ఆమెను మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ కు తరలించాలని వైద్యులు నిర్ణయించారు..ఇది ఇలాఉంటే నేడు సిబిఐ విచారణకు హాజరయ్యేందుకు బయలుదేరిన సమయంలో తల్లికి అనారోగ్యం గురించి కడప ఎంపీకి సమాచారం అందింది. దీంతో వైఎస్ అవినాష్ రెడ్డి సీబీఐ విచారణకు హాజరు కాకుండా పులివెందుల బయలుదేరారు. తల్లికి అనారోగ్యం గురించి సీబీఐ అధికారులకు వైఎస్ అవినాష్ రెడ్డి లాయర్లు సమాచారం ఇచ్చారు.




## ఆపద్బాంధవ ఉత్తమ సేవారత్న అవార్డు అందుకున్న దీనమ్మ అండ్ రూరల్ చైర్మన్ గరికపాటి శంకర్రావు...



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: ఆపద్బాంధవ స్వచంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దామా మధుసూదనరావ్ ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరు జిల్లా కావలి యస్ వి యస్ కళ్యాణమండపమ్ నందు తృతీయ వార్షికోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ గుండె నిపునులు డాక్టర్ యన్ ప్రబాకర్ నాయుడు గౌరవ పెద్దలు పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు చేసే సేవలు వెలకట్టలేనిదని కొనియాడారు. డాక్టర్ ఆనంద్, నెల్లూరు జిల్లా ఎన్జీవో సంఘమ్ గౌరవ అధ్యక్షులు వెల్ఫేర్ అధికారి యస్ భాష, డాక్టర్ కర్నాటి రోహిత్ , డాక్టర్ మధుసూదన్, డాక్టర్ అల్లం శ్రీనివాసులు, రెడ్ క్రాస్ సభ్యులు రవి ప్రకాష్, గౌరవ పెద్దలు తదితరులు పాల్గొని గరికపాటి శంకర్రావుని సంఘసేవకులును ఘనంగా సన్మానించారు. దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా కరోనా సమయంలో అందించిన సేవలను గుర్తించి అదేవిధంగా తల్లిదండ్రుల లేని పిల్లల కోసం ఆశ్రమ ఏర్పాటు చేసి వారి విద్యాబుద్ధ నేర్పించడంతోపాటు అన్ని వసతులు కల్పించడం అదేవిధంగా ఆకలితో బాధపడుతున్న వృద్ధులను చేరదీసి వారికి అన్ని వసతులు కల్పించడం తో పాటు దుస్తులను కూడా అందజేయడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు ఉచిత నవచేతనా శిబిరాలు యోగా నిర్వహించారు. యువతకు నాయకత్వ లక్షణాలపై శిక్షణ, దాతల సహకారంతో తల్లి తండ్రి లేని పేద విద్యార్థిని విద్యార్థులకు చదువుకోడానికి పుస్తకాలు మరియు విద్యా సామాగ్రి అందజేయడం అభాగ్యులకు బోజనాలు బట్టలుఅందించడం వంటి సేవ చేయడం, అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం, అభాగ్యులకు మెడికల్ ట్రీట్మెంట్ చేయించడం,ఆపరేషన్ చేయించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు నెల్లూరు జిల్లా కావలికి చెందిన ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ దామ మధుసూదనరావు చైర్మన్, దామ రాజ్యలక్ష్మి ట్రెజరర్ గరికపాటి శంకర్రావు కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డు పొందినందులకు కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు అభినందనలు తెలిపారు. మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు పల్నాడు తాలూకా ప్రజలు ఆశీర్వదించారు.

## ఈ వేసవి కాలంలో ప్రయాణీకులకు సాఫీగా మరియు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి భారతీయ రైల్వే 6369 ప్రత్యేక ట్రిప్పులను నడుపుతుంది

హైదరాబాద్: మొత్తం 380 ప్రత్యేక రైళ్లు 80 వేలకు పైగా కోచ్‌లతో 6369 ట్రిప్పులు నడవనున్నాయి. 2022లో నడిచే మొత్తం వేసవి ప్రత్యేక రైళ్లు (348 రైళ్లలో 4599 ట్రిప్పులు)తో పోలిస్తే ఈ ఏడాది భారతీయ రైల్వే 1770 ట్రిప్పులు ఎక్కువగా నడుపుతోంది. ఈ సంవత్సరం వేసవి కాలంలో, రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం మరియు ప్రయాణీకుల అదనపు రద్దీని అధిగమించడానికి భారతీయ రైల్వే 380 ప్రత్యేక రైళ్లలో 6369 ట్రిప్పులను నడుపుతోంది. 2022లో నడిచే మొత్తం సమ్మర్ స్పెషల్ రైళ్లతో (348 రైళ్లలో 4599 ట్రిప్పులు) పోలిస్తే ఈ ఏడాది భారతీయ రైల్వే 1770 వోర్ ట్రిప్పులను నడుపుతోంది. గత వేసవిలో ఒక్కో రైలుకు సగటున 13.2 ట్రిప్పులు నడపగా, ఒక్కో ప్రత్యేక రైలుకు 16.8 ట్రిప్పులు నడుస్తున్నాయి. ప్రస్తుత సంవత్సరం. ప్రధాన గమ్యస్థానాలు. పాట్నా-సికింద్రాబాద్, పాట్నా-యశ్వంత్‌పూర్, బరౌనీ-ముజఫర్‌పూర్, ఢిల్లీ-పాట్నా, న్యూఢిల్లీ-కత్రా, చండీగఢ్-గోరఖ్‌పూర్, ఆనంద్ విహార్-పాట్నా, విశాఖపట్నం-పూరీ-హౌరా, ముంబై-పాట్నా, ముంబై-గోరఖ్‌పూర్ మొత్తంగా, 6369 ట్రిప్పులు చేసే ఈ 380 ప్రత్యేక రైళ్లలో 25794 జనరల్ కోచ్‌లు మరియు 55243 స్లీపర్ కోచ్‌లు ఉన్నాయి. జనరల్ కోచ్‌లు 100 మంది ప్రయాణీకుల సామర్థ్యాన్ని కలిగి వున్నాయి , అయితే స్లీపర్ కోచ్‌లు ఐ సి ఎఫ్ లో 72 మంది మరియు ఎల్ హెచ్ బి లో 78 మంది ప్రయాణికులు కూర్చునే సామర్థ్యం కల్గి వుంది .వేసవి రద్దీని తీర్చడానికి, దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న అన్ని జోనల్ రైల్వేలు ప్రత్యేక ట్రిప్పులను నడపడానికి రైల్వే శాఖ సన్నద్ధమయింది . ఈ ప్రత్యేక రైళ్ల ద్వారా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ వంటి వివిధ రాష్ట్రాల నుంచి కనెక్టివిటీని నిర్ధారిస్తున్నారు. సౌత్ వెస్ట్రన్ రైల్వే క్యాటరింగ్ గత ఏడాది 779 ట్రిప్పులతో పోలిస్తే ఈ వేసవి సీజన్‌లో గరిష్టంగా 1790 ట్రిప్పులను నడుపుతోంది, అయితే పశ్చిమ రైల్వే ప్రధానంగా గుజరాత్ రాష్ట్రానికి గత ఏడాది 438 ట్రిప్పులతో పోల్చితే 1470 ట్రిప్పులను నడపడానికి సిద్ధమైంది. ఈ ఏడాది దక్షిణ మధ్య రైల్వే 784 ట్రిప్పులను నడుపుతోంది, ఇది గత సంవత్సరం కంటే 80 ట్రిప్పులు అధికం. దేశంలోని ఉత్తర ప్రాంతంలో అధిక రద్దీని తట్టుకునేందుకు , నార్త్ వెస్ట్రన్ రైల్వే 400 ట్రిప్పులను నడుపుతోంది, తూర్పు మధ్య రైల్వే 380 ట్రిప్పులను నడుపుతోంది. ఉత్తర రైల్వే కూడా ఈ ఏడాది 324 ట్రిప్పులు నడపాలని ప్లాన్ చేసింది. అయితే, మొత్తం సీజన్‌లో రైళ్ల సంఖ్య లేదా నిర్దిష్ట ప్రత్యేక రైలు(ల) ద్వారా నడిచే ట్రిప్పుల సంఖ్య స్థిరంగా ఉండదు. ప్రత్యేక రైళ్లను ప్లాన్ చేయడం మరియు నడపడం అనేది నిరంతర ప్రక్రియ, దీని కోసం పై ఆర్ ఎస్ సిస్టమ్‌లోని వెయిట్‌లిస్ట్ ప్రయాణీకుల వివరాలు కాకుండా, మీడియా రిపోర్ట్ లు , సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, రైల్వే ఇంటిగ్రేటెడ్ హెల్ప్‌లైన్ నంబర్ 139 వంటి అన్ని కమ్యూనికేషన్ ఛానెల్‌ల 24 7 నుండి ఇన్‌పుట్‌లు తీసుకోబడతాయి. ఒక నిర్దిష్ట మార్గంలో. ఈ అవసరం ఆధారంగా, రైళ్ల సంఖ్య మరియు ట్రిప్పుల సంఖ్యను పెంచుతారు. సీట్లను తెలియకుండా దాచి పెట్టడం, అధిక ఛార్జి మరియు దళారులు కార్యకలాపాలు మొదలైన ఏవైనా అవకతవకలను గమనించేందుకు కమర్షియల్ మరియు ఆర్ పి ఎఫ్ సిబ్బంది బృందం నిరంతరం నిఘా వేసి గమనిస్తోంది.

## నూతన సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : ఎమ్మిగనూరు పట్టణంలోని ఆదోని రహదారిలో ఉన్న జలవనరుల శాఖ అతిథిగృహంలో ఆధునికరించీ నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మిగనూరు పోలీసు సబ్ డివిజన్ కార్యాలయాన్ని గురువారం జిల్లా ఎస్పీ శ్రీ జి. కృష్ణ కాంత్ ఐపియస్ గారు ప్రారంభించారు. అనంతరం ఆఫీసర్ విజిటింగ్ బుక్ లో సంతకం చేసి , డిఎస్పీ కార్యాలయం ఆవరణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి ఉన్నారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడారు. ఎమ్మిగనూరు సబ్ డివిజన్ ఏర్పడిన తర్వాత ఈ రోజు ఎమ్మిగనూరు డిఎస్పీ ఆఫీసు ను ఆవిష్కరణ చేసి ప్రారంభించడం జరిగిందన్నారు. సహాయ సహకారాలు అందించిన వారికి అభినందనలు తెలుపుతున్నామన్నారు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణ జరిగిన తర్వాత ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు ఎమ్మిగనూరు సబ్ డివిజన్ ఆఫీసు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సబ్ డివిజన్ పరిధిలో ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి స్థాయి అధికారికి విన్నవించుకోవచ్చున్నారు. అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు మే 9 న జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమానికి శ్రీకారం చేశారన్నారు. ఆ కార్యక్రమానికి వచ్చే స్పందన ఫిర్యాదులపై కూడా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల సమస్యలను త్వరిగత గతిన పరిష్కరించే దిశగా ఎస్ఐ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు ఆ సమస్యల పట్ల గట్టి చర్యలు తీసుకుంటున్నారన్నారు. అనంతరం ఎమ్మిగనూరు పట్టణ, గ్రామీణ, ట్రాఫిక్ పోలీసుస్టేషన్ లను మరియు పోలీసు క్వాటర్స్ ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి. ప్రసాద్, ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య , సిఐలు మధుసుధన్ రావు, శ్రీనివాసులు, ఎరిషావలి, ఎస్సైలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కు ఆంధ్రప్రదేశ్ డి జి పి సునీల్ కుమార్ ను ఆహ్వానించిన.. మాలమహానాడు రాయలసీమ అధ్యక్షులు

ఎమ్మిగనూరు :ప్రజాపాలన ప్రతినిధి: మంత్రాలయం మండలం సూగూరు గ్రామం లో నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే ఐజయ్య సౌజన్యం తో ఏర్పాటు చేసిన భారతదేశ దిగ్సుచి ప్రపంచ మేధావి అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి జి పి సునీల్ కుమార్ ను గురువారం విజయవాడ లోని డి జి పి కార్యాలయం నందు రాయలసీమ అధ్యక్షులు సి రంగయ్య ప్రత్యేక అనుమతి ద్వారా కలిసి ఆహ్వానం పలికారు. ఇందుకు స్పందించిన డి జి పి జాతి కోసం సమాజ శ్రేయస్సు కోసం మేము చేస్తున్న కార్యక్రమములు గురించి ప్రస్తావించి ప్రశంసించారు. తప్పకుండ వస్తానని తెలిపారని అన్నారు. అంబేద్కర్ ఇండియా మిషన్ (ఏఐఎం) కి రాయలసీమ ప్రాంతంలో కూడా పునాది వేస్తామని దళిత వాడలు అన్ని ప్రత్యేక పంచాయితీలు కావాలని అంబేద్కర్ సంకల్పం , మీ లక్ష్యం కూడా చాలా గొప్పదని అని దానికోసం యావత్తు దళిత జాతిని ఏకం చేసే బాధ్యత ను యువకులుగా వేము తీసుకుంటామని రంగయ్య తెలిపారు. మరింత మంది ప్రముఖులు దళిత జాతి ముద్దుబిడ్డలు ఆవిష్కరణ కు వస్తున్నారని తెలిపారు. స్పందించిన డి. జి. పి సునీల్ కుమార్ ఏ సమస్య అయినా మీకు నేను ఉన్న అని భరోసా ఇచ్చి అండగా ఉంటానని జాతి కోసం కష్టపడుతున్న నిజాయితీ గల వ్యక్తులలో నన్ను గుర్తించి పర్సనల్ నెంబర్ ఇచ్చారని రంగయ్య తెలిపారు. అలాగే మరి కొంతమంది ప్రముఖులను కూడా రాష్ట్ర సచివాలయం లో కలిసి ఆహ్వానం పలికామన్నారు. ఈ కార్యక్రమం లో సూగూరు నాగేష్ వీరేంద్ర ,యమ్మిగనూరు యువనాయకుడు మాల రాజు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



పత్తికొండ ప్రజాపాలన ప్రతినిధి: పత్తికొండ నియోజకవర్గ పరిధిలో మేజర్ గ్రామపంచాయతీ హొసూరు నుండి మొలగవెల్లి వరకు 7.2 కోట్లతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభం నాటికల్లా పనులు పూర్తిచేసి రైతులకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కాంట్రాక్టర్ దశరథరామిరెడ్డికి చెప్పారు. మొత్తం 8 బ్రిడ్జి పనులు ఉన్నాయని వాటిలో మూడు పెద్దవి, నాలుగు చిన్న స్ట్రక్చర్లు ఉన్నాయని కాంట్రాక్టర్ తెలిపారు. మూడవ పెద్ద బ్రిడ్జి నిర్మాణాన్ని కూడా ప్రారంభించామని కాంట్రాక్టర్ వివరిస్తూ కచ్చితంగా ఆగస్టు నెల నాటికి పనులు పూర్తి చేస్తామని చెప్పారు. రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని లిఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ లి సూచించారు. రోడ్డు నిర్మాణం పనులు పరిశీలించే సమయంలో అటుగా వెళుతున్న ఉపాధి కూలీలతో ఎమ్మెల్యే గారు కాసేపు ముచ్చటించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే గారి వెంట పంచాయతీరాజ్ అధికారులు, కాంట్రాక్టర్లు, హొసూరు గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఉన్నారు .

## అభివృద్ధి చేయలేడు.., చేస్తున్న జగన్‌ను చూసి ఓర్వాలేడు.. అన్నచందాన చంద్రబాబు తీరు..: వైసిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జి కరణం. వెంకటేష్ బాబు



చీరాల, మే 19, ప్రజాపాలన : అమ్మ పెట్టదు..,అడుక్కోని వ్వదు.. అన్న చందాన చంద్ర బాబు తీరు ఉందని, వైసిపి చీరాల నియోజక వర్గ ఇంచార్జి కరణం. వెంకటేష్ బాబు విమర్శించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ నేతృత్వంలో, రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ళు లేనటువంటి పేద వారికి, దేశంలో ఎక్కడా లేని విధంగా, పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు, ఇళ్ళు నిర్మించే కార్యక్రమంలో భాగంగా, అమరావతిలో 50వేల మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వడానికి నిర్ణయించడం పై, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను కించపరిచేలా, మీకు ఇచ్చే సెంటు భూమి, శవం పూడ్చడానికి సరిపోతుందంటూ, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా, చీరాల ముక్కోణం పార్క్ సెంటర్లోని, డా బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జీ కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో, భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంచార్జీ కరణం వెంకటేష్ మాట్లాడుతూ, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలలో, ముఖ్య మంత్రి జగన్ పట్ల, వైఎస్ఆర్సిపి పాలనపట్ల, రోజురోజుకి పెరుగుతున్న ప్రజాదరణ చూసి, ఓర్వ లేక మతి భ్రమించిన వాడిలా చంద్రబాబు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి చేయలేడు.., చేస్తున్న జగన్ ను చూసి ఓర్వాలేడు. అన్నట్లుగా టిడిపి అధినేత చంద్రబాబు తీరు ఉందన్నారు. ప్రజలను తమ పార్టీ అధినేత ముఖ్యమంత్రి జగన్ ను తక్కువ చేసి మాట్లాడితే, సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తొలుత ముక్కోణం పార్క్ సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, అర్బన్ ఫైనల్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాస రావు, పోలీస్ హౌసింగ్ కార్పొరే షన్ డైరెక్టర్ మల్లి వైష్ణవి, చీరాల మండలం ఆర్ బి కె చైర్మన్ కావూరి రమణారెడ్డి, వేటపా లెం మండలం ఆర్ బి కె చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, వైఎస్ఆ ర్సిపి ట్రేడ్ యూనియన్ అధ్య క్షులు నల్లూరి అనిల్,మున్సి పల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జిలు, చీరాల, వేటపాలెం మండలాల వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో వైసిపి ఇన్చార్జి వెంకటేష్



చీరాల, మే 19, ప్రజాపాలన : చీరాల మండలం కావూరివారి పాలెం పంచాయితీలోని, జె. జె. ఎం గ్రాంట్ కింద, రు.86 లక్షల రూపా యలతో, ప్రారంభిస్తున్న ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి పథక శంకుస్థాపన పూజా కార్యక్రమంలో, అధి కారులతో కలిసి, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు పాల్గొన్నారు. బైక్ మీద పర్యటించి, పైపులైను వెళ్ళు మార్గాన్ని, వైసిపి ఇన్ ఛార్జ్ కరణం వెంకటేష్ పరిశీ లించారు. తొలుత ఇన్చార్జి కరణం వెంకటేష్ కు, వైసిపి నాయకులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. పలు అభివృద్ధి పనులను పరిశీలించడంతోపాటు, గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయేమోనని, ప్రతి ఒక్క గ్రామస్తుడిని ఆప్యాయంగా పేరుపేరునా పల కరిస్తూ వెంకటేష్ అడగటం, ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో చీరాల ఎంపీడీఓ నేతాజీ, ఆర్ డబ్ల్యూ ఎస్.డి.ఇ సతీష్,ఆర్.డబ్ల్యూ ఎస్.ఏ.ఇ కాలేషా, హౌసింగ్ ఏ.ఇ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ సెక్రెటరీ షేక్ గౌస్య, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వ్యవ సాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, కావూరి యదలారెడ్డి, రత్న రెడ్డి, భోగిరెడ్డి చిన్నపిచ్చిరెడ్డి, పాలిపోయిన పెద్ద అంకిరెడ్డి, ఆసోది సుబ్బారెడ్డి, భోగిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పి ఎ సి ఎస్ చైర్మన్ బోయిన కేశవులు, నర్రా బ్రహ్మయ్య, జంగిలి రామారావు, నాదెండ్ల కోటే శ్వరరావు, లేళ్ల శ్రీధర్, కీర్తి వెంకట్రావు, మించాల సాంబశివరావు, కొండ్రు బాబ్జి, తదితర నాయకులు అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ విద్యార్థులకు జాతీయస్థాయి స్కాలర్ షిప్స్

### జాతీయస్థాయిలో నలుగురు ఎంపిక కాగా ఇరువురు సెయింట్ ఆన్స్ విద్యార్థులే లోటస్ పెటల్ ఫౌండేషన్ వారి స్కాలర్షిప్ ను సాధించిన సెయింట్ ఆన్స్ విద్యార్థులు



చీరాల, మే 19, ప్రజాపాలన : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, మొదటి సంవత్సరము చదువుతున్న విద్యార్థు లు, జాతీయస్థాయిలో లోటస్ పెటల్ ఫౌండేషన్ స్కాలర్షిప్పు సాధించటం, జాతీయ స్థాయిలో నలుగురిని ఎంపిక చేయగా, వారిలో ఇరువురు తమ కళాశాల విద్యార్థినులే కావటం గర్వకారణంగా ఉందని, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్.లక్ష్మణరావు లు సంయుక్తంగా హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల లోటస్ పెటల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన జాతీయస్థాయి పరీక్షలో, కళాశాలలో ఆర్టిఫి షియల్ ఇంటలిజెన్స్ మెషీన్ లెర్నింగ్ విభాగములో, మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి నులు జి. ప్రవల్లిక, యస్.తారక నాగాంజలి లు విశేష ప్రతిభ కనబరిచి, 4సంవత్సరాల లోటస్ పెటల్ ఫౌండేషన్ వారి స్కాలర్ షిప్ కైవసం చేసుకున్నట్లు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొయి ద వేణుగోపాలరావు తెలిపారు. ఈ స్కాలర్షిప్ క్రింద సంవత్సరానికి, రు. 2. 25లక్షల చొప్పున, 4సంవత్సరాలు (మొత్తము రు.9 లక్షలు),లోటస్ పెటల్ ఫౌండేషన్, స్కాలర్షిప్ అందజేస్తారని తెలిపారు. లోటస్ పెటల్ ఫౌండేషన్ వారు, జాతీయ స్థాయి లో నలుగురుకి ఇవ్వగా, అందులో కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఉండటం, కళాశాలకు గర్వకారణ మని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో, ఫస్ట్ ఇయర్ ఇన్‌చార్జ యస్. అమరనాధ్ బాబు, ఎ.ఐ.యమ్.ఎల్ విభాగాధిపతి డా. సి.హరి కిషన్, అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యా పకేతర సిబ్బంది జి. ప్రవల్లిక, యస్.తారక నాగాంజలి లకు అభినందనలు తెలియ జేశారు.

## ప్రమాదకరంగా విద్యుత్తు తీగలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి .నేలకు గజం ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలను చూసి రైతులు భయాందోళన వ్యక్తంచేస్తున్నారు. గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామం లో రైతు సింద్రుపు సత్యనారాయణ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా నేలకు గజం ఎత్తులో వేలాడుతు కరెంట్ షాక్ ప్రమాదాలు తరచూ జరుగుతున్నా సంబంధిత శాఖ ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పరిష్కారం చూపడలంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విద్యుత్తు తీగలు చేతికందే ఎత్తులో వేలాడుతున్నాయి. దీంతో రాత్రి సమయాల్లో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లాలంటే రైతులు జంకుతున్నారు. అయితే నిర్వహణ కొరవడి విద్యుత్తు తీగలు క్రమేణా సాగి నేలకు సుమారు గజం ఎత్తుకు చేరాయి. పొలాల్లో నేలకు తాకేలా వ్రేలాడుతున్న విద్యుత్తు వైర్లను సరి చేయాలంటూ పలుమార్లు విద్యుత్తు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని రైతు సత్యనారాయణ పేర్కొన్నారు.

## నాడు-నేడు పనులు వేగంగా పూర్తవ్వాలి



సత్తెనపల్లి ప్రజాపాలన :సత్తెనపల్లి : మండల పరిధిలో జరుగుతున్న నాడు –నేడు, గృహ నిర్మాణాలు తదితర శాఖల పనులు సకాలంలో వేగవంతంగా పూర్తయ్యేలా అధికారులు, ప్రజాప్రతి నిధులు సంయుక్తంగా బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. గురువారం మండల పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి ఎంపీపీ షేక్ యలవర్తిపాటి జై బూన్ బి అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ వేసవి సెలవులు పూర్తయ్యలోగా పాఠశాలలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరుగుదొడ్లు, మంచినీరు, వంటగదులు, అదనపు గదుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. మండల పరిధిలో కేటాయించిన ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించుకొందుకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వేదిక కావాలని సూచించారు. పలు శాఖల అధికారులు వారి నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది ఉన్నారు.

## మిత్రునికి ఆర్థిక సహాయం అందించిన బిఎ పూర్వ విద్యార్థులు



నల్గొండ జిల్లా. నరసరావుపేట .మే 19 (ప్రజాపాలన ప్రతినిధి.): మిత్రుడు అనారోగ్యం గురికావడంతో తోటి మిత్రులు ఆర్థిక సహాయం చేశాను. నవభారత దివ్యా0గుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం అందించడం జరిగినది. .22-03-2023 న శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కాలేజీ 1989-92 సంవత్సరం బి ఏ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేసియున్నారు . ఈ కార్యక్రమంలో తమ మిత్రుడు ప్రత్తిగడుపు శ్రీనివాసరాజు తనకు తలలో నరాలు దిబ్బితిని పెరాలసిస్ మాదిరిగా వచ్చియున్నదని తన ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉన్నదని తెలియజేశారు . ఈ విషయం విన్న పూర్వ విద్యార్థుల బృందం అంతా కలిసి తమ మిత్రుడికి ఆర్థికంగా చేదోడుగా ఉండాలని ఒక ముప్ఫయ్ మూడు వేల (33000/-)రూపాయలు తమ మిత్రుడు ప్రత్తిగడుపు శ్రీనివాసరాజు భార్య ప్రత్తిగడుపు రోజా కి పూర్వ విద్యార్థులందరి తరుపున కర్నాటి కృష్ణ మూర్తి ,నరమాల ఏడుకొండలు ,తొగటి శ్రీనివాసరావు చేతుల మీదుగా నవభారత దివ్యా0గుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో అందించడం జరిగినది .

# చంద్రబాబు మాట ఇచ్చి విస్మరించిన దివ్యాంగురాలికి అంబటి సాయం









సత్తెనపల్లి రూరల్: ప్రజాపాలన :మండల పరిధిలోని కంటెపూడి గ్రామానికి చెందిన దివ్యాంగురాలు నాగలక్ష్మి కి రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు ట్రై సైకిల్ అందించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి ఇంటి వద్దనే వాహనం అందించి మంత్రి మాట్లాడుతూ గత నెల 27వ తేదీన మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సత్తెనపల్లి నుండి మేడికొండూరు మండలం కార్యక్రమానికి వెళుతూ మార్గమధ్యలో రోడ్డుపక్క నిలిచిన ఈ గ్రామ ఎస్సీ కాలనీవాసులను గమనించి వాహనం దిగి వారిని పలకరించారు. ఈ సంఘటనలో నాగలక్ష్మి తో బాబు మాట్లాడారన్నారు. మా కుటుంబాలలో నాకు, నా తల్లికి పింఛన్ వస్తుందని నాగలక్ష్మి బాబుకు వివరించినా...,నీకు రూ. లక్ష నగదు ,ట్రై సైకిల్ పంపిణీ చేస్తానని బాబు హామీ ఇచ్చి వెళ్లడం జరిగిందని మంత్రి అంబటి గుర్తు చేశారు. బాబు హామీ ఇచ్చి 24 రోజులు గడిచినా రంగురాలికి సాయం చేయకపోవడం , పైగా తెదేపా కార్యాలయానికి వస్తేనే సైకిల్ పంపిణీ చేస్తామని దివ్యాంగురాలని ఒత్తిడి చేయడం బాధాకరమన్నారు. అందుకే స్పందించి ట్రై సైకిల్ పంపిణీ చేస్తున్నామన్నారు. నాగలక్ష్మి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. నాగలక్ష్మి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. పింఛను వస్తుందా అని అడగ్గా ఇరువురికి పింఛన్ వస్తుందని నాగలక్ష్మి తల్లి వివరించింది. ఇంటి స్థలం ఇప్పించాలని కోరగా ఈ కాలనీలో అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించామని, మీకు అర్హత ఉంటే తప్పకుండా వస్తుందని , అవకాశాన్ని పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, పట్టణ రూరల్ మండల ముఖ్య నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు నాయకులు ఉన్నారు.

## పేదల ఇళ్లను సమాధులతో పోల్చడం బాబు దురహంకారానికి నిదర్శనం: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు

### అమరావతి లేఅవుట్లలో అభివృద్ధి పనుల పరిశీలన



అమరావతి ప్రాంతంలోని నిడమర్రు, కూరగల్లు గ్రామాలలోని జగనన్న కాలనీ లేఅవుట్లలో అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆదేశించారు. సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని పేద ప్రజలకు సీఆర్డీఏ పరిధిలోని నిడమర్రు లేఅవుట్ 5., కూరగల్లు పరిధిలోని లేఅవుట్ 2, 3 లలో కేటాయించిన నివాస స్థలాలను అధికారులతో కలిసి శుక్రవారం ఆయన సందర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతులమీదుగా త్వరలో పట్టాల పంపిణీ ఉండటంతో అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి లేఅవుట్ లోనూ మెరక పనులు, సర్వే రాళ్లు పాతే ప్రక్రియ, అంతర్గత రహదారుల నిర్మాణ పనులను పరిశీలించారు. నిడమర్రు లేఅవుట్ 5 లో పనులు పూర్తికావడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. లబ్ధిదారులు ఇళ్ళు నిర్మించుకునే సమయానికి అనుకూలమైన పరిస్థితులను కల్పించాలని అధికారులకు సూచించారు. నీటి సరఫరాలో ఎటువంటి కొరత లేకుండా తగినన్ని నిల్వలు ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పేదల ఇళ్లను సమాధులతో పోల్చడం చంద్రబాబు దురహంకారానికి అద్దం పడుతోందని మల్లాది విష్ణు అన్నారు. దాదాపు 51 వేల మంది పేదలకు సీఆర్డీఏ పరిధిలో ఇళ్ల స్థలాలు కేటాయిస్తే.. ఇవ్వడానికి వీల్లేదని కోర్టుల ద్వారా మూడున్నరేళ్లు అడ్డుకున్నారని మండిపడ్డారు. చివరకు దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పుతో మార్గం సుగుమం అయిందన్నారు. సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి అమరావతిలో ఇళ్ల స్థలాలు మంజూరైన 7,211 మందిలో 5,642 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. మిగిలిన 1,569 మందికి కూడా సర్వే ప్రక్రియ పూర్తిచేసి త్వరలోనే పట్టాలు అందజేస్తామని వెల్లడించారు. అలాగే 90 డేస్ ప్రోగ్రాం ద్వారా కొత్తగా 2,250 మంది అర్హులకు మంజూరైన పట్టాలను కూడా త్వరలోనే అందిస్తామని చెప్పారు. అర్హత ఉండి ఇల్లు రాని వారు ఎవరైనా ఉంటే.. సంబంధిత సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట హౌసింగ్ డీ ఈ రవికాంత్, ఎమ్మార్వో(నార్త్) దుర్గాప్రసాద్, టీపీఓ లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, వెన్నం రత్నారావు తదితరులు ఉన్నారు.

## గుడివాడ బస్టాండ్ సెంటర్లో పోలీస్ కంట్రోల్ రూమ్ ప్రారంభించిన డిఎస్పీ



గుడివాడ, ప్రజా పాలన ప్రతినిధి : ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి, ప్రజల్లో మార్పు తీసుకువచ్చేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందని గుడివాడ డిఎస్పి పి.శ్రీకాంత్ అన్నారు. గుడివాడ బస్టాండ్ సెంటర్లో పునరుద్ధరించిన పోలీస్ కంట్రోల్ రూమ్ ను ఆయన ప్రారంభించి, కంట్రోల్ రూమ్ లోని మైక్ ద్వారా వాహనదారులకు ట్రాఫిక్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ సెంటర్లో ట్రాఫిక్ ద్వారా తరచు ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామని ఆయన చెప్పారు. సంబంధిత సర్కిల్ పోలీస్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో సంప్రదించి ప్రజల్లో అవగాహన కల్పించి, మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో కంట్రోల్ రూమ్ ను పునరుద్ధరించినట్లు డిఎస్పి తెలిపారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తున్న సిబ్బంది సమస్యలు కూడా గుర్తించి వాటి పరిష్కారానికి కూడా చర్యలు తీసుకుంటున్నామని డిఎస్పి అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ అవగాహన కలిగి ఉండి, సురక్షిత ప్రయాణం చేయాలని డిఎస్పి శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. అనంతరం బాటసారులకు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ శిబిరాన్ని డిఎస్పీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐ తులసీదర్, ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారు.

## చుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారం

### పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లో తే టి



పల్నాడు జిల్లా . వినుకొండ. మే 19 (ప్రజా పాలన ప్రతినిధి): చుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందని పలనాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతే టి అన్నారు. శుక్రవారం వినుకొండ పట్టణంలోని కారంపూడి రోడ్ లో గల బొల్లా బ్రహ్మనాయుడు కళ్యాణ మండపంలో లిచుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారంలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక శాసనసభ్యుడు బొల్లా బ్రహ్మనాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ , జిల్లా జాయింట్ కలెక్టర్ శాంప్రసాద్ , ఆర్డిఓ శేషి రెడ్డి పాల్గొంన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 2,06,171ఎకరాల చుక్కల భూములకు ఊరట లభించిందని, అందులోనూ మన పల్నాడు జిల్లా లో సుమారు 30,171 ఎకరాలు చుక్కల భూమి కి పరిష్కారం లభించిందని తెలిపారు. వినుకొండ నియోజకవర్గం లోని 5మండలంలోని 9000 ఎకరాలకు లబ్ది చేకూరిందని అలాగే అగ్రహారం భూములు కూడా తొందరలోనే ప్రభుత్వం నుండి పరిష్కారం లభిస్తుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ లోని అన్ని మండలాల అధికారులతో పాటు గా నియోజకవర్గ లో లబ్ధి పొందిన రైతులు పాల్గొన్నారు.

## “గడపగడపకు -మన ప్రభుత్వం



వీరులపాడు 19 ప్రజా పాలన ప్రతినిధి మండలపరి ధిలోదొడ్డదేవర పాడు గ్రామంలో “గడపగడపకు –మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొని ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకుంటూ , పరిష్కా రమే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు. అర్హు లందరికీ రాష్ట్రప్రభుత్వం పారదర్శకంగా సంక్షేమ పథ కాలను అందిస్తుందని – కులమతాలు, రాజకీయాలు , పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చటమే ముఖ్యమంత్రి వైయస్ జగన్ లక్ష్యమన్నారు. అవినీతి రహిత పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే ప్రజలు మరలా తిరిగి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు తెలుగుదేశం హయాంలో పథకాల కోసం ప్రజలు కాళ్లు అరిగేలా తిరిగారని గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెంద్యాల రామకృ ష్ణ, ఎంపీటీసీ తోట నారాయణరావు, ఎంపీపీ కోటేరు లక్ష్మి ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, కనకం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 20, మే 2023

## ఆత్మవిశ్వాసానికి అపజయం!

గెలుపే అనిశ్చితమైన పరిస్థితులలో అసాధారణ విజయాన్ని ఎవరైనా ఎలా ఊహించగలుగుతారు? తెల్లవారితే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభమవనుండగా నిద్రపట్టని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఒకరు అర్ధరాత్రి వేళ నాకు ఫోన్ చేశారు. 'మేము మంచి మెజారిటీతో గెలుస్తామనడంలో మీకు ఎలాంటి సందేహం లేదా?' అని ఆయన ఒక విధమైన సంశయాత్మక స్వరంతో ప్రశ్నించారు ('ఇండియా టుడే' కోసం 'యాక్సిస్ మై ఇండియా' నిర్వహించిన ఎగ్జిట్ పోల్‌లో కాంగ్రెస్‌కు పెద్ద విజయం లభించనున్నట్టు వెల్లడయింది). 'ఎందుకు అంతగా కలవరపడుతున్నార'ని ఆయన్ని ప్రశ్నించాను. స్పష్టంగా కంపిస్తున్న స్వరంతో ఆ కాంగ్రెస్ వాలా ఇలా ప్రతిస్పందించారు: 'మీకు తెలుసు, పోలింగ్‌కు ముందు నరేంద్ర మోదీ కొద్ది రోజుల పాటు ఇక్కడ ఉద్ధృత ప్రచారం చేశారు. ఈ ఎన్నికలలో విజయం ఆయనకే కైవశం కావచ్చు'. అజేయుడు అని కదా నరేంద్ర మోదీ గురించి ఆసేతు హిమాచలం భారత ప్రజా కోటి గత తొమ్మిదేళ్లుగా భావిస్తున్నది! 2019లో భారతీయ జనతా పార్టీ సామాజిక మాధ్యమాలు ఏమని నినదించాయో ఒకసారి గుర్తు చేసుకోండి: 'ఆయేగా తో మోదీ హి' (మోదీ మాత్రమే అధికారానికి తిరిగి వస్తారు). ఆ ఉద్ఘోష ప్రభావం నుంచి బయటపడనందునే మన కాంగ్రెస్ మహాశయుడు తమకు లభించనున్న అద్వితీయ విజయాన్ని నమ్మశక్యంకానిదిగా భావించారు మరి. అయితే, అదొక అకారణ సందేహమని కర్ణాటక 2023 కుండబద్దలు గొట్టింది. 1980వ దశకంలో క్లైవ్ లాయడ్ నేతృత్వంలోని వెస్టిండీస్ క్రికెట్ టీమ్ వలే నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీని ఓడించ సాధ్యం కాని రాజకీయ శక్తి అనే నమ్మకాన్ని కన్నడ ఓటర్ల తీర్పు నిర్ద్వంద్వంగా త్రోసిపుచ్చింది.మోదీ నాయకత్వంలోని బీజేపీ అసలు ఏ ఎన్నికలలోనూ ఓడిపోలేదని ఎవరూ చెప్పబోరు. 2018 డిసెంబర్‌లో వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో ఏమి జరిగిందో గుర్తు చేసుకోండి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. అప్పుడు, హిందీ రాష్ట్రాలలో బీజేపీ ప్రాభవం క్షీణముఖం పట్టడం ప్రారంభమయిందని అందరూ భావించారు. ఆరు నెలలు తిరగక ముందే 2019 సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ అసాధారణంగా మళ్లీ అధికారానికి వచ్చింది. ఇతర ఉత్తరాది రాష్ట్రాలు, పశ్చిమ భారతావనిలో మాదిరిగానే ఈ మూడు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలోనూ బీజేపీ జయపతాకను ఎగురవేసింది. ఇదెలా సంభవించింది? ఆ పార్లమెంటరీ ఎన్నికలు అధ్యక్ష ఎన్నికల తరహా పోటీగా జరిగాయి. జాతీయ నాయకత్వ దక్షత అనేది ఒక ప్రధానాంశంగా చర్చకు వచ్చింది. ఆ చర్చలో మోదీ విజేతగా నిలిచారు. మరి మే 2023 మాత్రం ఎందుకు భిన్నంగా ఉంటుంది? పైగా, అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలలో భిన్న పార్టీలకు ఓటు వేసే చరిత్ర కర్ణాటక ఓటర్లకు మొదటి నుంచీ ఉందన్నది విస్మరించలేని వాస్తవం. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో జయాపజయాల నిర్ణయంలో స్థానిక అంశాలు కీలక పాత్ర వహించాయనడంలో సందేహం లేదు. జై బజరంగ్ బలీ అనే సమర ఘోష కంటే గ్యాస్ సిలిండర్ ధరకే ఓటర్లు అధిక ప్రాధాన్యమిచ్చారు. కర్ణాటక తీర్పు పట్ల బీజేపీ తప్పక ఆందోళన చెంది తీరాలి. ఎందుకు కలవరపడాలనేందుకు ఐదు ముఖ్యమైన కారణాలు ఉన్నాయి. కర్ణాటక తీర్పులోని ఆ ఐదు ప్రధానాంశాల మంచి చెడ్డలను నిష్పాక్షికంగా సమీక్షించుకోని పక్షంలో భవిష్యత్తులో సైతం విజయాలు దూరమవుతాయని నిక్కచ్చిగా చెప్పక తప్పదు. ఆ కారణాలను వివరంగా చూద్దాం.కర్ణాటక ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన పేరు ప్రతిష్ఠలను ఒడ్డారు. ప్రచార పర్వం చివరి వారం రోజుల్లో ఆయన 19 ర్యాలీలలో ప్రసంగించారుబీ నాలుగు రోడ్ షోలలో పాల్గొన్నారు. ఈ మెరుపు యుద్ధం అంతా బ్రాండ్ మోదీ ప్రతిష్ఠ ప్రాతిపదికన జరిగింది. దృఢ నాయకత్వం కేంద్రంగా బ్రాండ్ మోదీని నిర్మించారన్న విషయాన్ని మరి చెప్పనవసరం లేదు. అవినీతిని ఏ మాత్రం సహించని నాయకుడు అనేది ఆ బ్రాండ్ ప్రధాన లక్షణాలలో ప్రముఖమైనది. అయినప్పటికీ కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వ పాలన అవినీతికరమైనదిగా అప్రతిష్ఠపాలయింది. '40 శాతం కమిషన్ సర్కార'గా అది ప్రజల మాటా మంతీలో నిత్యం ప్రస్తావితమవుతుండేది. తమ పాలకుల అవినీతి గురించి కన్నడ ప్రజలు ఇంతగా విమర్శిస్తున్నా మోదీ ప్రభుత్వం ఆ విషయాన్ని పట్టించుకోనేలేదు. ప్రజల అభిప్రాయాన్ని మార్చేందుకు ప్రత్యేక శ్రద్ధచూపనే లేదు ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎంత చురుగ్గా వ్యవహరించేవో బీజేపీ పాలిత రాష్ట్రాలలో ముఖ్యంగా కర్ణాటకలో అంత మందకొడిగా ఉండేవి. గతంలో పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాల వలే బీజేపీ ప్రభుత్వం కూడా పూర్తిగా అవినీతి సర్కారే అన్న సునిశ్చిత నిశ్చయానికి కర్ణాటక ప్రజలు వచ్చేశారు. మరి బ్రాండ్ మోదీ యశస్సు కోల్పోకుండా ఎలా ఉంటుంది? భిన్నమైన పార్టీగా ప్రజల ముందుకు వెళ్లే నైతిక అర్హతను బీజేపీ తనకు తానే కాలదన్నుకున్నది.రెండో అంశం కాంగ్రెస్‌కు మహిళా ఓటర్ల మద్దతు. బీజేపీ కంటే కాంగ్రెస్‌కే మహిళలు అత్యధికంగా ఓటు వేసినట్టు 'ఇండియా టుడే' ఎగ్జిట్ పోల్ వెల్లడించింది. కాంగ్రెస్, బీజేపీలలో మొదటి పార్టీకి ప్రాధాన్యమిచ్చిన పురుష ఓటర్లు రెండో పార్టీకి ప్రాధాన్యమిచ్చినవారి కంటే 5 శాతం అధికంగా ఉన్నారు. ఈ ఆధిక్యత మహిళా ఓటర్లలో 11 శాతంగా ఉండడం గమనార్హం. మహిళా ఓటర్ల మద్దతు విషయంలో ఇంత భారీ అంతరం ఉండడాన్ని తమకు ప్రమాద ఘంటికలుగా బీజేపీ భావించి తీరాలి. ఒక దశాబ్ద కాలంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మహిళా ఓటర్లు పెద్ద సంఖ్యలో తిరుగులేని మద్దతుదారులుగా ఉంటున్నారు. 2021 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో మాత్రమే ఇందకు మినహాయింపు కనిపించింది. ఆ రాష్ట్రంలో మమతా బెనర్జీ ముఖ్యమంత్రిగా ఉండడం వల్లే మహిళా ఓటర్లు మోదీని ఉపేక్షించారు. మరి కర్ణాటకలో, ధరల పెరుగుదల కారణంగానే మహిళలు మోదీని వ్యతిరేకించారన్నది స్పష్టం. ఎన్నికల ఫలితాల తాలూకు కర్ణాటక రాజకీయ రేఖా పటాన్ని పరిశీలించండి. సాపేక్షంగా తక్కువ అభివృద్ధి చెంది, తలసరి ఆదాయం స్వల్ప స్థాయిలో ఉన్న ప్రాంతాలలో బీజేపీ కంటే కాంగ్రెస్ మంచి ఫలితాలను సాధించిందని మీకు అవగతమవుతుంది. 'ఇండియా టుడే' ఎగ్జిట్ పోల్ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టి, అమలుపరుస్తున్న వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులలో 'పేదలు, దళితులు, ఆదివాసీలు' అత్యధికంగా ఉన్నారు. ఈ సామాజిక వర్గాలు ఇప్పుడు బీజేపీ పట్ల మొగ్గుచూపడం లేదనే విషయాన్ని కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి. మోదీ పార్టీకి ఇదొక ప్రమాద హెచ్చరిక.మత ప్రాతిపదికన ప్రజల్లో చీలికలు సృష్టించి ప్రయోజనం పొంద చూసే రాజకీయాలకు ఒక పరిమితి ఉన్నది. కర్ణాటక ఎన్నికల ఫలితాలు ఈ వాస్తవాన్ని స్పష్టం చేశాయి. కన్నడ ఓటర్ల తీర్పులో మత రాజకీయాల తిరస్కరణ అనేది నాలుగో ప్రధానాంశం. 2022 ఏడాది పొడుగునా బీజేపీ కర్ణాటకలో హిందూత్వ మెజారిటీ వాద రాజకీయాలు చేసింది. హిజాబ్, హలాల్, అజాన్ వివాదాల ద్వారా ముస్లింల వ్యతిరేక ప్రచారాన్ని ముమ్మరం చేసింది. వారి దేశ భక్తిని ప్రశ్నించింది. టిప్పు సుల్తాన్‌ను తీవ్రంగా విమర్శించింది. వినాయక్ దామోదర్ సావర్కర్‌ను అమితంగా స్తుతించింది. తద్వారా హిందూ–ముస్లిం విభేదాలను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనం పొందేందుకు ప్రయత్నించింది.

# గవర్నర్ల పెత్తనం, ప్రభుత్వాల కూల్చివేతపై సుప్రీం కొరడా



గత గురువారం ఒక్కరోజే సుప్రీం కోర్టు రాష్ట్రాల హక్కులనూ రాజ్యాంగ విలువలనూ కాపాడే కీలకమైన తీర్పులు ఇచ్చింది. జాతీయ రాజధాని ప్రాంతం ఢిల్లీ (ఎన్‌సిటిడి)లో అధికారాల విభజన పైనా మహారాష్ట్రలో ఉద్ధవ్ థాకరే నాయకత్వంలోని మహా వికాస్ అగాఢీ (ఎంవిఎ) సర్కారు పతనానికి కారణమైన అప్పటి గవర్నర్ భగత్ సింగ్ హొషియారీ నిర్ణయాలపైన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నాయకత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన ఈ తీర్పులు రాబోయే కాలానికి మార్గదర్శకాలుగా వుంటాయి. ఇటీవలి కాలంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారు రాష్ట్రాల అధికారాలను కాలరాసి కత్తెర వేసి నిరంకుశాధిపత్యం సాగించడానికి గవర్నర్లనూ రాజ్‌భవన్‌లనూ ఘోరంగా దుర్వినియోగపరుస్తున్న పూర్వరంగంలో ఈ తీర్పులకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. ప్రతిపక్షాలు, రాజ్యాంగ నిపుణులు వీటిని స్వాగతించడానికి కారణమదే. ఈ క్రమంలోనే అత్యున్నత న్యాయ వ్యవస్థలో కానవచ్చే విపరీత పోకడలూ వివాదాస్పద తీర్పుల తీరును కూడా ఇవి బహిర్గతం చేశాయి. అందుకే ఇవి చారిత్రాత్మకమైనవి.

**సమాఖ్య తత్వానికే చేటు చేస్తారా?**

మొదటగా ఢిల్లీ విషయం తీసుకుందాం. ఢిల్లీ దేశ రాజధానిగా చాలా కాలం పాటు మెట్రోపాలిటన్ కౌన్సిల్ పాలనలో వుండేది. తర్వాత దాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చారు. వాజ్‌పేయి హయాంలో ఎన్‌సిటిడి ఏర్పడింది. శాసనసభతో కూడిన కేంద్రపాలిత ప్రాంతమైంది. అయితే కొన్ని విషయాల్లో కేంద్రానికీ నిర్ణయాధికారం కల్పించబడింది. కాంగ్రెస్, బిజెపిలే ఢిల్లీలో పాలన చేసినంత కాలం ఇదేం సమస్య కాలేదు. కాని వారిద్దరికీ భిన్నమైన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధికారంలోకి వచ్చాక పరిస్థితి మారింది. కేజ్రీవాల్ వరుసగా రెండు సార్లు అధికారంలోకి రావడమే గాక కొన్ని ప్రజానుకూల చర్యలతో ప్రజాదరణ పొందడం, క్రమంగా పంజాబ్ లోనూ ఆప్ అధికారంలోకి రావడం, మోడీ స్వంత రాష్ట్రమైన గుజరాత్ లోనూ ఓట్లు సంపాదించి జాతీయ పార్టీగా ఎదగడం బిజెపి భరించలేని పరిణామం. అందుకే చాలా కాలంగా కేజ్రీవాల్ సర్కారును నిబంధనలు అడ్డుపెట్టుకుని వేధిస్తూనే వున్నారు. ఇప్పటికి ఇద్దరు లెఫ్టినెంట్ గవర్నర్లు మారినా ఈ పెత్తనం పెరిగిందే గాని తగ్గలేదు. పేరుకే అధికారం గాని ఢిల్లీ సర్కారుకు ఏ అధికారం లేదన్నది కేంద్రం వాదన. తాము నియమించే లెఫ్టినెంట్ గవర్నర్లు (కేంద్రపాలిత ప్రాంతాలకే ఇలా అంటారు) నిజమైన అధినేతలని విడ్డూరమైన వాదన తెచ్చారు. ప్రభుత్వం ఆమోదించిన అనేక శాసనాలను ఆమోదించకుండా తిప్పి పంపారు. ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులపైనా దాడులు చేశారు. ఇవన్నీ కేంద్ర దురహంకారానికి నిదర్శనాలు. ఇక కేజ్రీ రెండవ సారి వచ్చాక జాతీయ పార్టీగా విస్తరించడం బిజెపి అసలు భరించలేకపోయింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ అనే దాంతో సహా ఏవేవో ముందుకు తెచ్చి అప్పటి ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో సహా పలువురిని వెంటాడింది. ముఖ్యమంత్రిపైనా విచారణ జరిపింది (ఈ కేసు లోనే బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితనూ ఎ.పి లో వైసిపి నేతలనూ వారి బంధువులను కూడా చేర్చింది). ఇదంతా ఆప్‌ను దెబ్బ తీసే కుట్ర అని స్పష్టమై పోయింది. అసలు ఈ కుంభకోణానికి ఆధారాలేమిటని ఢిల్లీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి నాగ్ చివాట్లు పెట్టడంతో బండారం బహిర్గతమైంది. వాస్తవానికి ఢిల్లీ ప్రభుత్వ పాలనాధికారాల గురించిన ఈ కేసు అంతకన్నా ముందుది. 2019లో దీనిపై సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం తీర్పు ఇవ్వలేకపోయింది. 2019 ఫిబ్రవరిలో ధర్మాసనం లోని ఇద్దరూ చెరో తీర్పు ఇవ్వడంతో ప్రతిష్టంభన ఏర్పడింది. ఆ కేసులో జస్టిస్ సిక్రీ ఢిల్లీ ప్రభుత్వానికి జాయింట్ కార్యదర్శి హోదాకు లోపున వున్నవారిపైనే అజమాయిషీ కలిగివుందని తీర్పు చెప్పారు. అప్పటి లెఫ్టినెంట్ గవర్నర్ ఐఎఎస్ లు, ఐపిఎస్ లు తనకే లోబడి వుండాలని చేస్తున్న వాదనను బలపర్చింది. కాగా మరో జడ్జి అశోక్ భూషణ్ అసలు ఢిల్లీ ప్రభుత్వానికి ఏ అధికారమూ లేదని తీర్పు చెప్పారు. ఇద్దరూ రెండు తీర్పులు చెప్పడంవల్ల అప్పటి ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ జస్టిస్ డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలో మరో ధర్మాసనం నియమించారు. ఈలోగా చంద్రచూడ్ ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. కేంద్రం, రాష్ట్రం తమ వాదనలు వినిపించాయి. చివరకు గురువారం నాడు సంచలన తీర్పు వెలువరించారు. ఢిల్లీ రాష్ట్ర పాలనాధికారం ప్రజలెన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వానిదేనని తేల్చి చెప్పారు. ఎంతటి ఉన్నతాధికారులైనా ప్రభుత్వానికి జవాబుదారిగా వుండాల్సిందేనని ఆదేశించారు. ఎన్‌సిటిడి చట్టం సెక్షన్ 239 ఎఎ లో 1,2,18 కింద వచ్చే ప్రజా వ్యవహారాలు, పోలీసు, భూమి మాత్రమే కేంద్రం పరిధిలో వుంటాయి గనక లెఫ్టినెంట్ గవర్నర్ పరిధిలోకి వస్తాయన్నది. ఇవిగాక మరే విభాగాలపై పెత్తనం చేయడమైనా కుదరదని తేల్చింది. పాలనా వ్యవహారాలు రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయి స్తుందని, అధికారులెవరైనా దానికి లోబడి వుండకపోతే అసలు జవాబుదారీతనమే దెబ్బతిని అలసత్వం ప్రబలుతుందని హెచ్చరించింది. రాజ్యాంగం ఏడవ షెడ్యూల్‌లో పేర్కొన్న పాలనా వ్యవహారాలన్నీ పౌర పోలీసు అధికారులతో సహా ప్రభుత్వానికే నివేదించాలని నిర్దేశించింది. బదిలీలు కూడా వారి పనేనని చెప్పింది. కేంద్రం అండ చూసుకుని లెఫ్టినెంట్ గవర్నర్ చలాయించిన ఆధిపత్యానికిది చెల్లు చీటీ. అదే సమయంలో సుప్రీం కోర్టు గవర్నర్‌కు సర్వాధికారాలు కట్టబెడితే సమాఖ్య విధానం ఏమవుతుందని ప్రశ్నించింది. పూర్తి రాష్ట్ర స్థాయి లేని ఢిల్లీ వంటి చోటనే సుప్రీం కోర్టు తీర్పు ఇంత తీక్షణంగా వుంటే ఇక రాష్ట్రాల సంగతి ఏం చెప్పాలి? అందుకే ఇది మోడీకి పెద్ద ఎదురు దెబ్బ.

**పార్టీల్లో తగాదాలు మీకెందుకు?**

ఇక మహారాష్ట్ర తీర్పు మరింత కీలకమైంది. నిజానికి ఆ గవర్నర్ భగత్ సింగ్ కోషియారి ఇప్పుడు పదవిలో లేరు. ఆరెస్సెస్ వీరవిధేయుడైన కోషియారి అనేక విధాల ఉద్ధవ్ థాకరే ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టారు. ఆఖరుకు ముఖ్యమంత్రి థాకరేను శాసనమండలికి నామినేట్ చేయడానికి కూడా అడ్డుపడి ఉద్రిక్తతకు కారణమైనారు. మెజార్టీ లేకున్నా దేవేంద్ర ఫడ్నవిస్‌తో తెల్లవారుఝామునే రహస్యంగా ప్రమాణ స్వీకారం చేయించి పట్టం కట్టారు. కర్ణాటక లోనూ 2018లో యెడియూరప్పకు మెజార్టీ లేకున్నా అలాగే ప్రమాణ స్వీకారం చేయించారు. రెండు చోట్ల వారం తర్వాత వారు గద్దె దిగిపోవలసి వచ్చింది. కొత్త సంకీర్ణాలు అధికారం చేపట్టాయి. మహారాష్ట్రలో ఉద్ధవ్ థాకరే ప్రభుత్వం ఏర్పడ్డం గవర్నర్ ఎన్నడూ జీర్ణించుకోలేకపోయారు. అనేక సార్లు ఆ మంత్రులను, ఎంపీలను వేధించేందుకు సిబిఐని ఉపయోగించారు. రోజుకో రణరంగంగా పాలన నడిచింది. చివరకు ఏక్‌నాథ్ షిండే అకస్మాత్తుగా కనిపించకుండా పోవడంతో సంక్షోభం పరాకాష్టకు చేరుకుంది. సుప్రీం కోర్టు ఆ విషయమే తీర్పునిచ్చింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌తో సహా అనేక చోట్ల ఇలాంటి పరిణామాలు చూశాం. ఎప్పుడూ చెప్పుకునే ఎస్‌ఆర్ బొమ్మై తీర్పు కూడా దీనికి సంబంధించిందే. 1989లో మెజార్టీ కోల్పోయారనే పేరుతో బొమ్మై ప్రభుత్వాన్ని నాటి గవర్నర్ సిఫార్సుపై ఏకపక్షంగా కేంద్రం రద్దుచేసింది. దీన్ని సుప్రీం కోర్టు తప్పు పట్టింది. మెజార్టీలు తేలవలసింది శాసనసభలో తప్ప రాజ్‌భవన్‌లో కాదని 1994లో తీర్పునిచ్చింది. అయితే దీన్ని కూడా ఆచరణలో దుర్వినియోగపర్చడానికి ఆస్కారముందని మోడీ ప్రభుత్వం చాలాసార్లు నిరూపించింది. ఫిరాయింపులను ప్రోత్సహించి ప్రభుత్వాలను బలపరీక్షకు పురికొల్పి కూలదోయడం ఒక రివాజుగా మారింది. మహారాష్ట్రలో కూడా అప్పటి గవర్నర్ ఏ కారణం లేకుండానే ఉద్ధవ్ ప్రభుత్వం మెజార్టీ కోల్పోయిందని, బలపరీక్ష కోరడం సరైంది కాదని సుప్రీం కోర్టు ఇటీవలి తీర్పులో తేల్చిచెప్పింది. షిండే వర్గం తిరుగుబాటు చేయడం వారి అంతర్గత వ్యవహారం. దాంట్లో తలదూర్చాల్సిన అవసరం, అవకాశం గవర్నర్‌కు లేవు. తాము ఉద్ధవ్‌పై విశ్వాసం కోల్పోయామని వారేమీ లేఖ రాయలేదు. అవిశ్వాసం నోటీసు ఇవ్వలేదు.

**పార్టీ అంటే పార్టీనే, సభాపక్షం కాదు**

మరోవైపు కొత్తగా ఎన్నికైన స్పీకర్ రాహుల్ నార్వేకర్...ఏక్‌నాథ్ షిండే వర్గాన్ని అసలైన శివసేనగా గుర్తించడం, వారు ప్రతిపాదించిన గోగావాలేను చీఫ్ విప్‌ను చేయడం చట్ట విరుద్ధం అని సుప్రీం తీర్పు తేల్చిచెప్పింది. విప్ ఎన్నిక శాసనసభా పక్షానిదే గాని సంబంధిత రాజకీయ పార్టీతో నిమిత్తం లేదని షిండే వర్గం స్పీకర్ చేసిన వాదనను తోసిపుచ్చింది. పదవ షెడ్యూలు లోని ఫిరాయింపుల నిరోధక చట్టం సెక్షన్ 2లో పార్టీ అంటే రాజకీయ పార్టీ తప్ప శాసనసభా పార్టీ కాదని స్పష్టం చేసింది. ఒక రాజకీయ పార్టీకి దాని శాసనసభా పక్షానికి మధ్య బొడ్డు పేగు లాంటి పాత్ర చీఫ్ విప్‌దని అభివర్ణించింది. అభ్యర్థి ఓట్లు కోరేది పార్టీ తరపున అయినప్పుడు శాసనసభా పక్షం వేరు కాబోదని ఈ కేసులో సుప్రీం ఇచ్చిన తీర్పు చాలా కీలకమైంది. గతంలో చాలాసార్లు ఈ సమస్య వచ్చింది. ఉమ్మడి ఎ.పిలో తెలుగుదేశం పార్టీ రెండు సార్లు ఈ సమస్యను ఎదుర్కొంది గాని అది వేరే చర్చ. గవర్నర్ బలపరీక్ష ఆదేశం, స్పీకర్ షిండే వర్గాన్ని గుర్తించి విప్‌గా నియమించడం రెండూ తప్పే గనక ఈ ప్రభుత్వ మార్పు చెల్లదు. అయితే అప్పటి ఉద్ధవ్ థాకరే ప్రభుత్వాన్ని పునరుద్ధరించడం సాధ్యం కాదని కూడా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలోని ధర్మాసనం నిర్ధారించింది. బలపరీక్షను థాకరే సవాలు చేసినా బహిష్కరించినా ఏం జరిగేదో గాని ఆయన ముందే తనకు తాను రాజీనామా చేసి కూర్చున్నారు. కనుక ఆయనను మళ్లీ నియమించడం కుదిరేపని కాదు. థాకరే రాజీనామా చేయడంతో ముఖ్యమంత్రి పదవి ఖాళీ ఏర్పడింది గనక షిండేను నియమించడం కూడా తప్పు కాదని కోర్టు భావించింది. ఇది కూడా ఒక పెద్ద గుణపాఠం. రాజకీయాలలో అవసరమైన పోరాటం చేయకుండా దుర్బలంగా వ్యవహరించడం, ముందే తప్పుకోవడం ఎంత దెబ్బ తీస్తుందో చెప్పే ఉదాహరణ. తప్పులు జరిగినప్పుడు గతంలో కొన్నిసార్లు తొలగించిన వారిని సుప్రీం కోర్టు పునర్నియమించిన సందర్భాలున్నాయి. కాని ఉద్ధవ్ థాకరే రాజీనామాతో ఆ అవకాశం లేకుండా పోయిందిట. మొత్తంపైన ఈ రెండు కేసుల్లోనూ గవర్నర్ల దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘనను సుప్రీం కోర్టు తప్పు పట్టిన తీరు రాష్ట్రాల హక్కుల రక్షణ పోరాటంలోనూ ప్రభుత్వాల ఏర్పాటు, కూల్చివేత ప్రక్రియ లోనూ చాలా కీలకమైన నిర్దేశాలు ఇచ్చింది. వాటిని గట్టిగా అమలు జరిగేలా చూడటం రాజకీయ పక్షాల, వ్యవస్థల బాధ్యత. తప్పు జరిగితే గట్టిగా పోరాడాలి గాని బేలగా లోబడిపోవడం కాదు. తెలంగాణ, కేరళ, తమిళనాడు, బెంగాల్ వంటి చోట్ల గవర్నర్ల రాజ్యాంగ విరుద్ధ పాత్రకు ఇదో చెంప దెబ్బ.

## చరిత్రతో మాకేం పని ..!

కామధేనువు కావల్సినన్ని
పాలిస్తావుంటదని నమ్మిస్తవుంటే
ఇంటెనక పాడిగెదిచ్చే పాలు
పావుశేరంటవేందీ?
అక్షయపాత్రలో ఆహారం
అదే పనిగా వురతావుంటదని
మేము చెబుతావుంటే
పేదోడి సత్తుగిన్నెలో పాచిముద్దకు
దిక్కులేదంటవేమీ?


ఇప్పటికే కష్టపడి చరిత్ర తలనరికి మొలకీ
మొలదీసి ముఖానికీ అంటిస్తావుంటే
చీరకట్టి సింగారిస్తానంటివే

చరత్రతో మాకేం పనిబడ్యా
మా చరిత్ర మాకుండాది గదా !?

ఓరీడెవుడ్రా..,!
సర్ జాన్ మార్షలంటా
వున్నోడు వున్నట్టుండక
ఇండస్ వ్యాలీ సివిలైజేషన్ని
తవ్వి తీస్తావుండాడు
ఒబ్బిడిగా పేర్చిన కట్టుకథలన్నీ
ఒక సంస్కృతిగా నిర్మించుకుంటా వుంటే
నిజాల్ని మేమొప్పుకుంటమా ఏమీ?!
మనుషులంతా దేవుడికే పుట్టారని
దేశాన్ని ఒప్పించేదానికి

యమయాతన పడతావుంటే
ఈడెవుడే డార్విననంటా
జీవ పరిణామ సిద్ధాంతాన్ని
చెబుతావుండాడు
అట్టాంటోనితో మాకేం పనీ
అందుకే పుస్తకాల్లోంచి పీకిపారేస్తా
వుండాం

నిన్న మీదగా నేడు
నేటిని దాటుకుంటా రేపటిదాకా
మంత్రం చదివి సందించిన బాణం
వెలుగులు పూయిస్తదని చెబుతావుంటే



ఈ థామసాల్వా ఎడిసనొకడు
బల్బును చూయించి
మంత్రశక్తిని నిర్వీర్యం చేస్తనంటే
ఎట్టొప్పుకుంటం
చీకట్లో మగ్గేదానికైనా సిద్ధమే గదో !

– బంగార్రాజు కంఠ

## రోటరీ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు చేయూత



పొన్నూరు మే19( ప్రజా పాలన ప్రతినిధి) :రోటరీ క్లబ్ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ చేయూత అందిస్తూనే ఉంటుందని పొన్నూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు బోడపాటి రామారావు తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్ రోటరీ క్లబ్ మంగళగిరి సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ చేపట్టిన చిరు వ్యాపారులకు ఆర్థిక స్వావలంబన కొరకు "రోటరీ చేయూత చక్రాలు "కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రూ 30 వేల విలువ గలిగిన మూడు తోపుడుబండ్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్లబ్ చేస్తున్న సేవలు అమోఘం అన్నారు. మసూచి ,పోలియో వంటి దీర్ఘవ్యాధులను ప్రపంచవ్యాప్తంగా ఎక్కడా లేనివిధంగా రూపుమాపేందుకు రోటరీ ఇంటర్నేషనల్ చేసిన కృషి మరువ రానిదన్నారు. విద్య, వైద్యంపై ప్రపంచవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు రోటరీ చేపట్టిందన్నారు. స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు వేలాది మందికి కంటి ఆపరేషన్ చేయించడం ద్వారా కంటి చూపు అందించిన ఘనత రోటరీకే దక్కుతుందన్నారు. చిరు వ్యాపారులకు ఎదురుగా నిలిచేందుకు తోపుడు బండ్లను అందజేయడం ద్వారా వారి జీవితాలను మెరుగుపరిచేందుకు రోటరీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు సెక్రెటరీ బి శ్రీనివాసరావు, రోటరీ సీనియర్ సభ్యులు పాములపాటి రవీంద్రనాథ్, బివి చౌదరి, ఎన్ మేఘనాథ్, ఎం ఎం ఖుద్దూస్, ఎన్ బాలకృష్ణ, కారుమూరి శ్రీనివాసరావు, పాములపాటి శరత్ బాబు, సాధు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఉష్ణోగ్రతలు ఉన్న ఈ సమయంలో ఉచిత మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం: సి ఐ వీరాంజనేయులు



సత్తెనపల్లి ప్రజాపాలన గ్లోబల్ సీ ఫుడ్ అల్లియన్స్ ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం జానపాడు రోడ్డు లోని శ్రీ సత్య సాయి సేవా సదనం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పట్టణ సి ఐ వీరాంజనేయులు మాట్లాడుతూ అత్యధిక ఉష్ణోగ్రతలో ప్రజలు బయటకు రావటానికి కూడా బయ పడుతున్న ఈ సమయంలో 10 రమ్ముల మజ్జిగ ను 2500 మందికి ఉచితముగా పంపిణీ చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ జిల్లా సమన్వయకర్త బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఇంతటి మెగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జి ఎస్ ఏ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ ఏ సభ్యులు సుధీర్, రమేష్, యేసు రత్నం, వెంకటేశ్వర రావు, సత్య సాయి సదన్ సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసన



పొన్నూరు మే 19(ప్రజా పాలన ప్రతినిధి) భూమి ఇస్తున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పొన్నూరు పట్టణంలో శుక్రవారం వైఎస్ఆర్సిపి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టి చంద్రబాబునాయుడు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. చంద్రబాబుపై వ్యతిరేక నినాదాలు చేసి దళిత ద్రోహి చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మాట్లాడుతూ రాజధానిలో పేదలకు భూమి ఇవ్వకుండా రైతుల ముసుగులో పెట్టిన కోర్టుకెక్కిన దళిత ద్రోహి చంద్రబాబు నాయుడు అని తీవ్రంగా ఆరోపించారు. పేదల పక్షాన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అలుపెరగని పోరాటం చేస్తున్నారని వారు ఈ సందర్భంగా అన్నారు కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భావితరాలకు ఆదర్శం పుచ్చలపల్లి సుందరయ్య: సిపిఎం



నందిగామ మే 19 ప్రజా పాలన ప్రతినిధి సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ గ్రౌండ్‌లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వ ర్ధంతి నిర్వహించారుఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఎ న్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు మాట్లాడుతూదక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యఅన్నారు పీ డిత ప్రజల ప్రియతమ నేత భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యయొక్క ఆశయాలతో యువత ముందు కెళ్లాలని కొనియాడారుఆయన భూస్వామి కుటుంబం నుంచి వచ్చిన పేదలు రైతుల కోసం అనేక పోరాటా లు తెలంగాణ సాయుధ పోరాటాలు నిర్వహించారు .మొట్టమొదటగా వ్యవసాయ కార్మికులు ఇబ్బంది ప డుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించి కూలి రేట్లు కోసం పోరాటం నిర్వహించిన మహా నా యకుడు సుందరయ్య అని తన యావదాస్తి మొత్తం కూడా పేదలకు అంకితం చేసిన మహా నాయకుడు సుందరయ్య అని కొనియాడారుఈ కార్యక్రమం లోక టారపు గోపాల్ ,వాకర్స్ అసోసియేషన్ నాయకులు చిరు మా మిళ్ల చైతన్య కుమార్ , రిటైర్డ్ టీచర్ పిల్లి జ యరాజు , కోఆప్షన్ సభ్యులు ఎం. దాసుశ్రీనివాసరా వు జంగా దామోదర్ జక్కులూరి రవి చెరుకుమల్లి పిచ్చయ్య యుటీఎఫ్ నాయకులు కుంచెం లక్ష్మీనారా యణ బొద్దుకోలు రమణయ్య ఎల్ఐసి హరి తదిత రులు పాల్గొన్నారు

## ఘనంగా సామినేని విశ్వనాథం శతజయంతి వేడుకలు



జగ్గయ్యపేట మే 19 ప్రజాపాలన ప్రతినిధిఅభివృద్ధి ప్రదాత,రాజకీయ దురంధరుడు జగ్గయ్యపేట మాజీ సర్పంచ్,మార్కెట్ యార్డ్ చైర్మన్ కీర్తిశేషులు దివంగత సర్దార్ సామినేని విశ్వనాథం శతజయంతి వేడుకలు పట్టణంలో శుక్రవారం నాడు ఆయన అభిమానులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను నివాసంలో జరిగిన కా ర్యక్రమంలో సర్దార్ సామినేని విశ్వనాథం చిత్రపటా నికి ఆయన మనుమడు,పార్టీ యువనేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబ పార్టీ నాయకులు, కార్యకర్త లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంత రం ఉదయభాను నివాసం నుంచి ర్యాలీగా బయలు దేరి బస్టాండ్ వద్ద పార్కులో ఎస్ జి ఎస్ కళా శాల ఆవరణలో ఉన్న విశ్వనాథం విగ్రహానికి పూలమాల లు వేసి నివాళు లర్పించారుఈ సందర్భంగా ప్రసాద్ బాబ మాట్లాడుతూ నిబద్ధతకు,విశ్వసనీయతకు మా రుపేరుగా నిలిచినటువంటి మా తాతగారైన సర్దార్ సామినేని విశ్వనాథం ఆశయసాధనలో మనందరం ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారుజగ్గయ్యపేట అ భివృద్ధికి పునాదులు వేశారని తెలిపారుఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,వై స్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,చిట్టిప్రోలు సత్యనారా యణ,న్యాయవాది సామినేని రాము,పసుపులేటి స త్యశ్రీనివాస్,గోగిశెట్టిమ హేష్,సలదిసూరిబాబు,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రావణబ్రహ్మ శివాలయంలో విశేష పూజలు



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా మాస శివరాత్రి సందర్భంగా కొవ్వూరు టోల్ గేట్ సమీపంలో వెలసిన ప్రకృతి మల్లికార్జున రావణబ్రహ్మ శివాలయం నందు భక్తులచే అభిషేకములు,విశేష పూజ కార్యక్రమంములు అత్యంత వైభవంగా జరిగాయి ఈ సందర్భంగా విశేష అన్నదాన కార్యక్రమం వలవల మహేష్ శ్రీమతి నాగ పద్మ దంపతులు మరియు పోశంసెట్టి రామకృష్ణ శ్రీమతి దేవి దంపతులు మరియు ఏ అప్పారావు శ్రీమతి దుర్గ దంపతులు, శివ భక్త రావణబ్రహ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది,ఈసందర్భంగా ట్రస్టు చైర్మన్ శివుడు మాట్లాడుతూ గోదావరి నది తీరంలో వెలసిన ప్రకృతి బ్రహ్మ సూత్రంకలిగిన శివుణ్ణి దర్శించినతరుణంలో భక్తుల కోరికలు తీరుతున్నాయి అని భక్తులు తమ మాటల్లో చెబుతున్నారు అదే విధముగా ప్రతీ సోమవారం అన్న దానకార్యక్రమం నిర్విహిస్తున్నాము అని అన్నారు, ఈ కార్యక్రమంలో, మద్దుకూరి వెంకటేశ్వరరావు, జవ్వాది సురేష్, షేక్ నాగూర్, రాయుడు చిన్న,దగ్గు ప్రసాద్, సింగ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ దత్త హాస్పిటల్ నందు అత్యంత అరుదైన 'కిడ్నీ స్టోన్ ' ఆపరేషన్




పల్నాడు జిల్లా. నరసరావుపేట . మే 19 (ప్రజాపాలన ప్రతినిధి)నరసరావుపేట పట్టణంలోని శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు మరో అరుదైన ఆపరేషన్ నిర్వహించారు. కిడ్నీలో రాళ్ల సమస్యలతో గత కొంతకాలంగా బాధపడుతున్న ఒక మహిళకు పెద్ద పెద్ద నగరాల్లో మాత్రమే జరిగే అత్యంత అరుదైన ఆపరేషన్ ను నిర్వహించి శభాష్ అనిపించుకున్నారు హాస్పిటల్ యూరాలజీ వైద్య బృందం. అలాగే ఆపరేషన్ కు సంబంధించిన వివరాలను హాస్పిటల్ యూరాలజిస్ట్ (యూరో సర్జన్) డాక్టర్ అన్నా మణికంఠ సురేష్ ఈ విధంగా తెలియజేశారు. మాచర్ల కు సమీపంలోని షేక్ ఖాసింబీ (40) అనే మహిళ ఎడమ వైపు నడుము నొప్పితో మా హాస్పిటల్ కి రావడం జరిగిందని, ఆమెకు అన్ని పరీక్షలు నిర్వహించిన తర్వాత ఎడమ వైపు కిడ్నీలో 2.5 సెంటీమీటర్ల రాయి ఉన్నట్లు గుర్తించామని డాక్టర్ సురేష్ చెప్పారు. ఈమెకు రక్తంలో 80 శాతం ఆక్సిజన్ లెవెల్స్ మాత్రమే, ఊపిరితిత్తుల జబ్బు మరియు పెరిఫరల్ సైనోసిస్ (నీలి వర్ణం చెందుట) సమస్యలు ఉన్నాయని, ఈమెకు అధునాతన పద్ధతిలో ఆపరేషన్ నిర్వహించాల్సి ఉంటుందని చెప్పారు. ఇలాంటి పేషెంట్ కు సహజంగా బోర్లా పడుకోబెట్టి ఆపరేషన్ నిర్వహిస్తారని, కానీ ఇలా చేయడం వల్ల ఇతర సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. కనుక ఈ పేషెంట్ కు ఇప్పుడిప్పుడే పెద్ద పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్న మినీ పీసీఎన్ఎల్ పద్ధతి ద్వారా పేషెంట్ ను మామూలుగానే పడుకోబెట్టి పూర్తిగా ఎండోస్కోపీ పద్ధతితో కిడ్నీలో రాయిని తొలగించడం జరిగిందని అన్నారు. ఇప్పుడు పేషెంట్ పూర్తి ఆరోగ్యంగా ఉందన్నారు. అలాగే అత్యంత క్లిష్టమైన ఈ పేషెంట్ కి ఈ ఆపరేషన్ చేయడానికి తమ వైద్య బృందానికి సహకరించిన హాస్పిటల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గార్లపాటి కృష్ణ కాంత్ కి, మరియు ఇతర వైద్య బృందం డాక్టర్ ఎస్. వేణుగోపాలరావు కి, డాక్టర్ పి. మహేశ్వర రావు కి, డాక్టర్ సుబ్బారావు కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా పేషెంట్ ఖాసింబి మాట్లాడుతూ శ్రీ దత్త హాస్పిటల్ డాక్టర్లు ఆపరేషన్ చేశారని ఈరోజు ఆరోగ్యం బాగుందని హాస్పటల్లోని డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు హాస్పటల్ వైద్య సిబ్బంది వైద్య సహాయం చాలా చక్కగా అందించారని ఆమె అన్నారు.

## అంగరంగ వైభవంగా నగరికల్లు జనసేన పార్టీ జెండావిష్కరణలు



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి:జనసేన పార్టీ మీద,మా మీద మీరు చూపిస్తున్న ప్రేమ అభిమానాలకు రుణపడి ఉంటాంలి: బోనబోయిన, గాదే. నకరికల్లు మండలం నకరికల్లు గ్రామంలో జనసేన పార్టీ జండా ఆవిష్కరణలు, నకరికల్లు గ్రామ కమిటీ సభ్యులు మరియు పెద్దల ఆహ్వానం మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ గారు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు గారు మరియు జిల్లా కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు....గ్రామ పొలిమేర నుంచి జెండా ఆవిష్కరణకు వెళ్లే దారి పొడవునా భారీ ర్యాలీ ,డీజే, పెద్దల ఆశీర్వచనాలతో, నీరాజనాలతో, మహిళల హారతులతో అంగరంగ వైభవముగా జరిగింది..జనసేన పార్టీ నగరికల్లు గ్రామ కమిటీ వారు ఏర్పాటు చేసిన నాలుగు నూతన పార్టీ జెండాలను ఆవిష్కరించడం జరిగినది...ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యాలరావు, జిల్లా ఉపాధ్యక్షురాలు మల్లిక, జిల్లా ప్రధాన కార్యదర్శి నారదాసు ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి తవిటి భవనారాయణ, జిల్లా కార్యదర్శి ఎర్రం శెట్టి రామకృష్ణ, జిల్లా సంయుక్త కార్యదర్శులు సిరిగిరి శ్రీనివాసరావు,తిరుమల శెట్టి మల్లేశ్వరి, దమ్మాలపాడు ఎంపీటీసీ సిరిగిరి రామారావు, పట్టణ నాయకులు రాడ్లు శీను,పార్టీ కార్యాలయం ఇన్చార్జ్ సిరిగిరి మణికంఠ, బీరవల్లిపాయ ఉపసర్పంచ్ పసుపులేటి వెంకటస్వామి, అల్లం శెట్టి వెంకటేశ్వర్లు, నకరికల్లు మండలం ఉపాధ్యక్షులు బత్తిన శ్రీనివాసరావు, నాగూర్ వలి, గ్రంధి సాదాశివరావు,బెల్లంకొండ అనిల్, మేడికొండూరు మండల అధ్యక్షులు నాగబాబు, బాదునీడి సుబ్బారావు,గ్రామ అధ్యక్షులు చేపురి వెంకటేశ్వర్లు, తిరుమల శెట్టి గోపి, రుద్ర జడ శివయ్య, మరియు సైదారావు,హర్ష, షేక్ గౌస్ కరీం,రామాంజనేయులు, వెంకటేష్, పోతంశెట్టి వెంకటేష్, యద్దనపూడి నరేష్, అమరగుత్తి నాగరాజు మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు జనసేన పార్టీ కార్యకర్తలు వీర మహిళలు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



గోకవరం ప్రజా పాలన మే 19: రాజమహేంద్రవరం రేంజ్ పరిధిలో ఏజెన్సీ మొఖం దూరమైన గోకవరం మండలం సరిహద్దు ప్రాంతమైన కృష్ణుని పాలెం గ్రామంలో ఉపాధి కూలీలకు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను వివరించిన అడవి శాఖ సిబ్బంది. రేంజ్ ఆఫీసర్ ఎల్. ధనరాజు ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సెక్షన్ అధికారి వెంకటట్రావు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని మన ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన పిలుపుమేరకు ఈ అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం ఈ భూమండలానికి ఎంతో ప్రమాదకరమని,ఎన్ని వందల సంవత్సరాలైనా సరే ప్లాస్టిక్ భూములో కలవదని, దాని వలన కాలుష్యం పెరిగిపోతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రాణకోటికి జీవనాధారమైనటువంటి నీరును చాలా పొదుపుగా వాడాలని తెలిపారు. నీరు వృధాగా పోకుండా ఇంకుడు కుంటలు ప్రతి ఒక్కరి ఇంటిదగ్గర ఏర్పరుచుకోవాలని తెలిపారు. నాణ్యమైన ఆహారం తీసుకుంటూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఫారెస్ట్ సిబ్బంది ఉపాధి కూలీలు కలసి పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ ను సేకరించినారు. ఈ ప్లాస్టిక్ ను రీసైక్లింగ్ పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డి ఓ కామేష్ రావు,ఎఫ్ బి ఓ ఝాన్సీ,ఎఫ్ బి ఓ రాజా రమేష్,రాణా దొర వెంకటలక్ష్మి ఎన్ ఆర్ ఈ జీ ఈ ఎస్ కృష్ణునిపాలెం ఫీల్డ్ అసిస్టెంట్ ఎమ్. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాచిలర్ పార్టీకి వెళుతూ ఘోరం.. ముగ్గురు మృతి.. 9 మందికి గాయాలు..

హైదరాబాద్: ప్రజా పాలన సరదాగా గడిపేందుకు 12 మందితో ఓఫియన్ పార్క్ కు వెళుతన్న కారు రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా 9 మందికి తీవ్ర గాయాలయ్యాయి.. మరో ఇద్దరి పరిస్థితి విషయంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదానికి గురైన క్షతగాత్రులను స్థానికులు హుటాహుటిన ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న నార్సింగీ పోలీసులు. కారులో ఇరుకున్న మృతదేహాలను అతి కష్టం మీద బయటకు తీసి ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. లారీని వెనకాల నుండి మితిమీరిన వేగంతో ఢీ కొట్టడంతో కారులో ఇరుక్కుని ఇద్దరు విద్యార్థినీలు, ఓ విద్యార్థి మృతి చెందారు. మృతుల్లో ఓ విద్యార్ధిని దివ్యగా గుర్తించారు. శంకర్ పల్లి నుండి హైదరాబాద్ వచ్చే మార్గంలో ఈ ప్రమాదం జరిగింది..

# చరిత్రలో గుర్తుండి పోయే విధంగా ముఖ్యమంత్రి కార్యక్రమ ఏర్పాట్లు చేయాలి: మంత్రి జోగి

మచిలీపట్నం కలెక్టరేట్ మే 19 ప్రజాపాలన :చారిత్రాత్మక ప్రాధాన్యత గల బందరు పోర్టు అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి ప్రారంభించే కార్యక్రమంచరిత్రలో గుర్తుండి పోయే విధంగా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబుతో కలసి కలెక్టరేట్‌లోని వారి ఛాంబరులో శాసన సభ్యులు,అధికారులతో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి కార్యక్రమ ఏర్పాట్లు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా వాసుల చిరకాల వాంఛ బందరు పోర్టు అభివృద్ధి పనులు ఈ నెల 22న ముఖ్యమంత్రిప్రారంభించనున్న దృష్ట్యా చరిత్రలో తరతరాలుగా నిలిచిపోయే విధంగా ఏర్పాట్లు ఘనంగా వటిష్టవంతంగా చేయలన్నారు. స్వర్గీయ వైయస్ఆర్ రాజశేఖర్ రెడ్డి వచ్చినపుడు లక్షమందిని సమీకరించిన విషయం మంత్రి గుర్తుచేస్తూ, చరిత్ర తిరగరాసే విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో జరిగే బందరు పోర్టుఅభివృద్ధి కార్యక్రమానికి లక్షకు పైగా జనసమీకరణ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి హాజరయ్యే ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వేసవికాబట్టి త్రాగునీరు, లెమన్ వాటర్, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి పానీయాలు సమృద్ధిగా ఏర్పాటు చేయడంతోపాటు అందరికి అందేలా చేయాలన్నారు. వేసవి తాపానికి అనుకోని సంఘటనలు జరగకుండా అవసరమైన వైద్యశిబిరాలు, వైద్యులు, వైద్య సిబ్బంది బృందాలను కావలసినంత మేరకు సిద్ధంగా ఉండాలన్నారు. అధిక సంఖ్యలోవచ్చే వాహనాల క్రమబద్ధీకరణకు పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటుతో పాటు వాటికి ఇన్చార్జిలను తగిన సిబ్బందినినియమించాలని, ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా వివిఐపిలు, ప్రజానీకం, అధికారులు సకాలంలో సిఎం కార్యక్రమాలకుహాజరయ్యేలా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ ఈ నెల 22వ తేది ముఖ్యమంత్రి ఉదయం 9 గంటలకు తపసిపూడి హెలీప్యాడ్ చేరుకుంటారన్నారు. భూమిపూజ అనంతరం పైలాన్ ఆవిష్కరించి హెలీప్యాడ్ చేరుకుని, హెలికాప్టర్ వీక్షించుటకు సభాస్థలి వద్దపోలీసు పెరేడ్ మైదానంలోని హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారని, అక్కడి నుంచి రోడ్డు మార్గాన స్విమ్మింగ్‌పూల్ స్కేట్ మైదానం వద్ద బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకుంటారన్నారు. అక్కడ ఫోటోగ్యాలరీ సందర్శించాక వేదికపైకి వస్తారన్నారు. సీఎం భూమిపూజ, పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమాలు లైవ్‌స్క్రీన్స్ ఏర్పాటు చేయలన్నారు. వేదికతో పాటు వేదిక ముందు డీ సర్కిల్లో అలంకరణ బాగా చేయాలనిసూచించారు. ప్రతి ఎన్లర్స్ వద్ద ఎంపిడివోలు, తహసీల్దార్లు ఇన్చార్జులుగా నియమించడంతో పాటు నలుగురుసిబ్బందికి కూడా విధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. తపసిపూడి, పోలీసు గ్రౌండ్స్ హెలీప్యాడ్ వద్ద మెడికల్‌ప్రోటోకాల్ ప్రకారం ఎఎల్ఎస్ వాహనం, కార్డియాలజిస్టుతో సహా వైద్యులు, వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలనివైద్యాధి కారులను ఆదేశించారు. బందరు శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) మాట్లాడుతూ వివిఐపిలకు, విఐపిలకు ఎంట్రీ పాస్లుజారీ చేయడంతో పాటు ఉదయం 8.30 గంటలకే వారు సభా స్థలికి చేరుకునే విధంగా సూచించాల న్నారు. గ్రామాలనుండి ప్రజలతో బస్సులు సకాలంలో సభాస్థలికి చేరుకుని జనాలను దించి పార్కింగ్ లో పెట్టుకునే విధంగా రూట్ మ్యాప్ తో పాటు, పార్కింగ్ సూచిక బోర్డులు పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. అల్పాహారం తీసుకునిప్రజలతో గ్రామాల్లో బస్సులు బయలుదేరే విధంగా చూడాలన్నారు. సభా స్థలిలో ప్రజలు కూర్చోడానికి ఎన్ క్లోజర్స్‌నెంబరుతో సహా వారికి ముందుగా అవగాహన కల్పించాలని, లెమన్ వాటర్, మజ్జిగ, స్నాక్స్, వాటర్ బాటిల్స్ ప్యాకెట్లు ప్రతి కుర్చీలో ముందుగా పెట్టాలని, తద్వారా వాటికోసం తొక్కిసిలాట లేకుండా నివారించాలన్నారు. కూడిన జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మీటింగ్ ప్రదేశంలో ప్రత్యేక స్పందన కౌంటర్ ఏర్పాటుతో పాటు ప్రజల నుండి అర్జీలు స్వీకరించేందుకు సిబ్బందిని నియమిస్తున్నామని, వారికి ప్రత్యేక స్పందన టీ షర్టులు ధరించే విధంగాఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్.పి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే అన్ని ప్రాంతాల్లో పక్కాగా గట్టి పోలీసు బందోబస్తుఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలుచేపట్టామన్నారు. పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, తదితర ప్రముఖులకు, ప్రజలకుఎలాంటి ఇబ్బంది కలుగకుండా పార్కింగ్ ప్రదేశాలు సజావుగా ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్ కుమార్, ఏఎస్పీలు రామాంజనేయులు, ప్రసాద్‌డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, బందరు డిఎస్పి మాధవరెడ్డి, ఆర్ డివో ఐ. కిషోర్, డిటిసి సీతాపతిరావు,డిఎంఅండ్ హెచ్ డా. జి. గీతాబాయి, డ్వామా పిడి జి.వి. సూర్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ చంద్రయ్య, తహసీల్దారు డి. సునీల్ బాబు, డిఎస్వో పార్వతి, డిఎం సివిల్ సప్లయ్స్ శ్రీధర్, తదితరుల అధికారులు పాల్గొన్నారు.

## ఎఆర్ పోలీసులకు పోలీసు దర్బార్ కార్యక్రమం నిర్వహించిన కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్



కర్నూలు ప్రజపాలన ప్రథినిధి: ఆర్ముడు రిజర్వుడును బలోపేతం చేయాలి.పోలీసుల సంక్షేమానికి, సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తామని హామి ఇచ్చిన జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. కృష్ణకాంత్ ఐపియస్ గారు ఆర్ముడు రిజర్వుడు పోలీసులతో పోలీసు దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది సమస్యల తీవ్రతను బట్టి పరిష్కరించుటకు కృషి చేస్తామన్నారు.సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే జిల్లా పోలీసు కార్యాలయంలో తనకు నిర్భయంగా తెలియజేసుకోవచ్చున్నారు.తనకు మెసెజ్ గాని లేదా వాట్సప్ కు గాని సమాచారం తెలియజేయవచ్చున్నారు.సమస్యను బట్టి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామన్నారు. వేసవికాలంలో వేడి తీవ్రతగా ఎక్కువగా ఉన్నందున బయట విధులు నిర్వహించే పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. ఎఆర్, స్పెషల్ పార్టీ పోలీసుల బందోబస్తులు, ఎస్కార్ట్ డ్యూటీలు, సినియార్టీ లిస్టు, ఎఆర్ నుండి సివిల్ కన్వర్షన్, మ్యూచువల్ బదిలీలు తదితర సమస్యల గురించి ఎస్పీ గారికి ఎఆర్ పోలీసులు విన్నవించుకున్నారు.జిల్లా ఎస్పీ వారి సమస్యలను విని, తగిన పరిష్కారం చూపుతానని సిబ్బందికి భరోసా కల్పించారు.స్పెషల్ పార్టీ పోలీసులకు జంగిల్ యూనిఫాం కిట్ ఇస్తామన్నారు. బయటి డ్యూటీలకు వెళ్ళినప్పుడు సిబ్బంది వెళ్ళడానికి తగిన వాహనాలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. 50 ఏళ్ళ వయస్సు దాటి విధులు నిర్వహించే పోలీసులు పికెట్ లలో, ఇతర విధులు నిర్వహించే వారికి తగిన పరిమిషన్లు ఇస్తామన్నారు.పోలీసు విధులలో మంచి ప్రతిభ కనబరచిన వారికి ఒక కమిటి ఏర్పాటు చేసి పారదర్శకంగా అవార్డులు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ డి. ప్రసాద్ , డిపిఓ ఎఓ సురేష్ బాబు, ఎఆర్ డిఎస్పీ ఇలియాజ్ భాషా, ఆర్ ఐలు వియస్ రమణ, పోతుల రాజు, శివారెడ్డి, రవి కుమార్, ఆర్ ఎస్సైలు, ఎఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శనివారం అవగాహన తరగతుల్లో ప్రత్యేక ఉపన్యాసాలు



విజయవాడ , ప్రజా పాలన ప్రతినిధి : సి.ఆర్. మీడియా అకాడమీ ప్రతి శనివారం నిర్వహిస్తోన్న ఆన్ లైన్ అవగాహన తరగతుల్లో భాగంగా శనివారం (20.05.23) ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి రాష్ట్రం లోని "వ్యవసాయ రంగం తీరు తెన్నులు" అనే అంశం పై ప్రసంగించనున్నారని ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి 10గంటలవరకు మంత్రివర్యులు తమ ప్రసంగం ఉంటుందని ఆయన తెలిపారు.రాష్టంలోని రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందుతోన్న పలు సౌకర్యాలను మంత్రివర్యులు తెలియచేస్తారని ఆయన పేర్కొన్నారు. డిప్లమో ఇన్ జర్నలిజం విద్యార్థులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వున్న వర్కింగ్ జర్నలిస్టులు జూమ్ లింక్ ద్వారా ఈ అవగాహన తరగతుల్లో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా, సీనియర్ జర్నలిస్ట్ పమిడికాల్వ మధుసూదన్ ఉదయం 8గం.ల నుండి 9 వరకు వివిధ మాధ్యమాలకు రాయడంలో జాగ్రత్తలు అనే అంశం పై ప్రసంగిస్తారని ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

### ప్రజా పాలన కథనానికి స్పందన

# సిహెచ్ సిలో లక్షల విలువైన జనరేటర్ ! ఉపయోగించరూ ?

గోకవరం ప్రజా పాలన మే 19: మైదాన ప్రాంత ప్రజలతో పాటు ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు వైద్య సేవలు అందిస్తున్న సి సి హెచ్ సి ఆరోగ్య కేంద్రానికి లక్షల విలువైన జనరేటర్ వచ్చినప్పటికీ దానిని అలంకారప్రాయంగా మార్చేయడం తో చిన్న పిల్లలు ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే... నవజాత శిశువులకు తల్లిదండ్రులు, బంధువులు విసనకర్రలతో గంటల తరబడి విసిరాల్సిన పరిస్థితి కనిపించింది. గర్భిణీ మహిళల పరిస్థితులు మరింత దారుణంగా ఉందని బంధువులు చెబుతున్నారు. గాలి లేక చెమటలు, ఉక్కపోతతో మగ్గిపోయారన్నారు. ఆసుపత్రి నిర్వహణ మరింత అధ్వానంగా ఉందని ఇటు మైదాన ప్రాంతాల ప్రజలు తో పాటు అటు ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన గిరిజనులు బహిర్గతంగానే ఆరోపిస్తున్న ఈ ఆసుపత్రి ఎక్కడో మారుమూల గ్రామంలో ఉందనుకుంటే పొరపాటే... ఏజెన్సీకి ముఖద్వారం. మండల కేంద్రమైన గోకవరంలోని ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి. ఇక్కడ ఆసుపత్రి లో సమస్యలు తిష్ఠవేశాయిని, సిబ్బంది వైద్య సేవలు పూర్తిగా అందడం లేదనే ఆరోపణలతో పాటు రాత్రి 9 దాటితే వైద్యం కష్టమే. వైద్యం అందని పరిస్థితిని నెల కొందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కరెంటు లేక జనరేటర్ ఉపయోగించకపోవడంతో ఇంకా ఏం చెయ్యాలో తెలియక సెల్ ఫోన్ టార్చ్ వెలుగులో నవజాత శిశువులకు తల్లిదండ్రులు, బంధువులు విసనకర్రలతో గంటల తరబడి విసిరాల్సిన పరిస్థితి. చిన్న పిల్లలు ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గర్భిణీ మహిళల పరిస్థితులు మరింత దారుణం, గాలి లేక చెమటలు, ఉక్కపోతతో ఆసుపత్రి లో ఉన్న ప్రతి ఒక్కరూ నరకం చూస్తూ మగ్గిపోయారన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రుల్లో పిల్లలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇచ్చిన లక్షల విలువైన జనరేటర్ ని వినియోగంలోకి తీసుకువచ్చి కరెంటు లేక పిల్లల పడే నరకయాతన నుండి విముక్తి కల్పించాలని మైదాన ప్రాంత ప్రజలతో పాటు ఏజెన్సీ ప్రాంతం గిరిపుత్రులు కోరుతున్నారు. దీంతో అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందిస్తారో లేదో వేచి చూడవలసిందే. ఆసుపత్రికి ప్రభుత్వం అందజేసిన లక్షల విలువైన జనరేటర్ ని ఆసుపత్రి ఆవరణలో అలంకారప్రాయంగా ఉంచడంపై ప్రజా పలన న్యూస్ పేపర్ లో వచ్చిన కథనానికి స్పందించిన వైద్యాధికారులు వారికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. జనరేటర్ ని వినియోగంలోకి తీసుకువచ్చిన ప్రజా పాలన విలేఖరికి కూడా ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు..




## కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు మంచి పరిణామం: మాజీ ఎంపీ ఉండవల్లి



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి:కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం మంచి పరిణామమని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో ప్రతిపక్ష పార్టీలు బలంగా ఉండాలన్నారు.ఇటీవల తాను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో మాట్లాడానని ఆయన దేశంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారని తెలిపారు. చిట్ ఫండ్ కంపెనీలు నడిపే వారు వేరే వ్యాపారం చేయకూడదన్నారు.1993 లో ముగ్గురు సభ్యుల సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును ఈ సందర్భంగా ఉండవల్లి గుర్తు చేశారు.ఏ.పి. కంపెనీ చీట్ ఫండ్ యాక్ట్ ను చీట్ ఫండ్ కంపెనీలు పాటించడంలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చిట్ ఫండ్ సంస్థలపై దాడులు చేస్తుంటే రాజకీయ కక్ష సాధింపు అంటే ఏలా ? అని ప్రశ్నించారు.చిట్ ఫండ్ సంస్థలు మూసివేస్తే బాధితులు నిలదీసేది ప్రభుత్వాన్నే అన్నారు. చిట్ ఫండ్ కంపెనీలను ప్రశ్నిస్తే చంద్రబాబుకు, టిడిపి నేతలకు నాపై కోపం ఎందుకు అని ప్రశ్నించారు.టిడిపి వాళ్లు:తనతో చర్చకు ఎందుకు వెనక్కి తగ్గారో అర్థం కాలేదన్నారు.తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదన్నారు. టిడిపి, వైసిపి తిట్టుకుంటే నాకెంటి ? అని ఉండవల్లి వ్యాఖ్యానించారు

# జిల్లా వ్యాప్తంగా 36 పరీక్షా కేంద్రాలు

**హాజరు కానున్న 19,336 మంది విద్యార్థులు**
**డి ఆర్వో జీ. నరసింహులు**



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి:ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు అత్యంత పటిష్టంగా నిర్వహించాల్సి ఉంటుందని, జిల్లా వ్యాప్తంగా 36 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి జీ. నరసింహులు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం డి ఆర్వో ఛాంబర్ లో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్వో నరసింహులు మాట్లాడుతూ, జిల్లాలో మే 24 నుంచి జూన్ 1 వరకు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా సమయానికి గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. రాజమండ్రి డివిజన్ లో 25 కేంద్రాలు, కొవ్వూరు డివిజన్ లో 11 కేంద్రాలలో పరీక్షలు జరుపుతున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు ఉంటుందని పోలీసు అధికారులకు తెలియచేశారు. జిల్లాలో 3 సమస్యాత్మక కేంద్రాలు గుర్తించామని, అక్కడ ప్రత్యేక పర్యవేక్షణ అవసరం అన్నారు. మొత్తం 5 ఫ్లైఇంగ్ స్వాడ్స్, 5 సిట్టింగ్ స్వాడ్స్ ను ఏర్పాటు చేసి తనిఖీలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆర్టీసి ద్వారా ఆయా పరీక్షా కేంద్రాల రూట్ లలో ఉదయం సాయంత్రం బస్సులు నడిపెలా చర్యలు తీసుకోవాలని తెలియ చేశారు. పోస్టల్, పోలీస్, పంచాయతీ రాజ్, మునిసిపల్, తదితర శాఖల అధికారులు వారికి కేటాయించిన విధుల పై ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ఆయా పరీక్షా కేంద్రాల వద్ద పారిశుధ్యం, త్రాగునీరు వ్యవస్థ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.మొదటి ఏడాది పరీక్షకు 13131 మంది, 2వ ఏడాది పరీక్షకు 4498 మంది హాజరు కానున్నారని ప్రాంతీయ ఇంటర్మీడియట్ అధికారి ఎన్ ఎస్ వి ఎల్ నరసింహం తెలిపారు. ఒకేషనల్ విద్యార్థులు మొదటి ఏడాది 887 మంది, రెండో ఏడాది 820 మంది పరీక్షలకు హాజరు కానున్నరని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాధవీలత చైర్మన్ గా పరీక్షల నిర్వహణ చేస్తున్నట్లు తెలిపారు. మొదటి ఏడాది పరీక్ష ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, రెండవ సంవత్సరం పరీక్ష మ. 2.30 నుంచి సా.5.30 వరకు జరుగుతుందని తెలిపారు. మొత్తం 16 స్టోరేజ్ పాయింట్స్ ఏర్పాటు చేసినట్లు తెలియచేశారు. మొదటి సంవత్సరం ఎథిక్స్ అండ్ మానవ విలువలు జూన్ 2 వ తేదీ ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు, ఎన్వీరన్వమెంట్ ఎడ్యుకేషన్ పరీక్ష జూన్ 3 వ తేదీ ఉదయం 10 నుంచి మ.1 గంటవరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పరీక్షలలో తప్పనిసరిగా ఉత్తీర్ణత కలిగి ఉండాలని అన్నారు.జత: ఇంటర్మీడియేట్ సప్లిమెంటరి పరీక్షల టైం టేబుల్ (మే – జూన్ 2023)ఈ సమావేశంలో జిల్లా వొకేషనల్ అధికారి జె. వి. ఎస్. ఎస్. సుబ్రహ్మణ్యం, డి పి వో పి. జగదాంబ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వాలంటీర్లకు వందనం కార్యక్రమం




కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి : వాలంటీర్లు చేసిన ఉత్తమ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం "వాలంటీర్లకు వందనం" కార్యక్రమం ద్వారా గ్రామ, వార్డులలో ఉత్తమ సేవలు అందజేసిన 2,33,719 మంది వాలంటీర్లకు రూ.243.34 కోట్ల రూపాయలను అందజేయడంతో పాటు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాల కార్యక్రమాన్ని విజయవాడలో ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిలి స్థానిక సునయన ఆడిటోరియం నుండి వాలంటీర్ల వందనం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్సీ డా.మధుసూధన్, పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కోడుమూరు శాసనసభ్యులు డా.జె.సుధాకర్, నగర మేయర్ బివై.రామయ్య, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, స్థానిక వార్డుల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ మన అందరి బాధ్యత



డోన్/నంద్యాల జిల్లా :ప్రజాపాలన ప్రతినిధి: సామాజిక సేవ మన అందరి బాధ్యత అని డోన్ ప్రభుత్వ ఆసుపత్రి గైనిక్ వైద్యురాలు రమ్య శిల్ప అన్నారు. కమలాపురం గ్రామానికి చెందిన ఇస్కాల శివ శేఖర్, ఇస్కాల వెంకటరమణమ్మ దంపతుల కుమారుడు ఇస్కాల హేమంత్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రమ్య శిల్ప దాతలతో, స్ఫూర్తి సభ్యులతో కలిసి గర్భిణీలకు, వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు ఆహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా అన్నదానం చేయించిన శివ శేఖర్ స్ఫూర్తి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శివ శేఖర్ మిత్రులు ఆలా. సాయి, రఘునాథ్ రెడ్డి, శివయ్య, స్ఫూర్తి మధు, బ్రహ్మానందరెడ్డి, హుమయున్, సందు శ్రీరాములు, అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యువన్ష్ సాయి జన్మదిన వేడుకలలో పాల్గొన్న దారపనేని



పామూరు :ప్రజాపాలన ప్రతినిధి: పామూరు పట్టణంలోని రాగిపాటి సుధాకర్, శ్రీమతి సుమతి దంపతుల కుమార్తె తేజస్విని, అల్లుడు శివప్రసాద్ దంపతుల కుమారుడు యువన్ష్ సాయి గోగులపాటి ప్రథమ జన్మదిన వేడుకలు గురువారం రాత్రి పామూరులోని అనిల్ గార్డెన్స్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలలో దారపనేని చంద్రశేఖర్ కు సుదీర్ఘకాలంగా సుపరిచితుడైన సుధాకర్ మనవడి జన్మదిన వేడుకలలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని చిరంజీవి యువన్ష్ సాయి ని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పామూరు మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య, పామూరు మండల ప్రభుత్వ వైద్యాధికారి గద్దె ఏడుకొండలు, సీఎస్ పురం మండలం కోవిలంపాడు గ్రామ సర్పంచ్ బుజ్జి బ్రదర్స్, పామూరు మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ మొహిద్దిన్ తదితరులు రాగి పాటి వారి కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని చిరంజీవి యువన్ష్ సాయి ని అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## రోడ్డు సమస్యకు పరిష్కారం



బుచ్చి టౌన్ : ప్రజాపాలన ప్రతినిధి: బుచ్చి రెడ్డి పాలెం గాంధీనగర్ 13వ వార్డులో రత్నం స్కూలు వెల్లే మార్గంలో రోడ్డు ఎగుడు దిగుడు గా ఉండటంవల్ల ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు, విద్యార్థులకు ప్రయాణం నరకప్రాయంగా ఉండేది.దింతో పాఠశాలకు కాలేజీ వెల్లే విద్యార్థులు చుట్టూ తిరిగి వెల్లాల్సి వచ్చేది.ఈ సమస్యపై పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన ఫలితం సూన్యం.సమస్యను గమనించిన కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల యాజమాన్యం స్పందించి రోడ్డు గుంతలను పూడ్చి సమస్యకు పరిష్కారం చూపారు.దింతో కళాశాల యాజమాన్యానికి గాంధీనగర్ ప్రజల కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సుందరయ్య 32వ వర్ధంతి

నెల్లూరు : ప్రజాపాలన ప్రతినిధి: బడుగుల ఆశాజ్యోతి, పేదల పక్షపాతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు



ముత్యాల గురునాథం అన్నారు. శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య 32వ వర్ధంతి పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం సిపిఎం పార్టీ కార్యాలయంలో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య భూస్వామి కుటుంబంలో పుట్టి పేదల తరఫున పోరాడి వాళ్ళ హక్కుల కోసం ముందుండి పోరాడేరని అన్నారు. వ్యవసాయ కార్మికుల కోసం ఆయన అనేక పోరాటాలు చేసి భూమిలేని ప్రజలందరికీ భూ పంపిణీకి కృషి చేశారు. ఆయన స్ఫూర్తితో నెల్లూరు జిల్లా తో పాటు ఉమ్మడి రాష్ట్రంలో అనేకమంది కమ్యూనిస్టు ఉద్యమంలోకి వచ్చారని వారు చివరి వరకు ప్రజల తరుపున పోరాడేరన్నారు. ప్రజల తరఫున పోరాట నిర్వహించారు. నేటి యువత ఆయన స్ఫూర్తితో ప్రజా జీవితంలో ఉంటూ ప్రజల కోసం పేదలకు హక్కుల కోసం పోరాడాలన్నారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రంన్ని మండల కార్యదర్శి చల్ల కొలుసు మల్లికార్జున ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్ల కొలుసు మల్లికార్జున, ఆవాజ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జానీ భాష, రైతు సంఘం నాయకులు ఆరి మాల్యాద్రి, సిపిఎం పార్టీ నాయకులు బాబు, సిఐటియు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎడిఫై స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

# ఏఐఎస్ఎఫ్. పీడీ ఎస్ యు విద్యార్థి సంఘాల ధర్నా




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎడిఫై స్కూలు గుర్తింపును తొలగించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలోన ఎడిఫై స్కూల్లో ధర్నా నిర్వహించారు ఈ ధర్నాని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి .సోమన్న పీడీ ఎస్ యు జిల్లా కార్యదర్శి మహేంద్రలు మాట్లాడుతూ సిబిఎస్ సిలబస్ ల పేరుతోటి అన్ని నిబంధనలను తుంగలో తొక్కి గ్యాస్ గూడెం నానుకొని స్కూల్ కి పర్మిషన్ ఇవ్వడం నిర్లక్ష్యానికి నిదర్శనం అనే పొరపాటున గ్యాస్ అయితే వందల మంది విద్యార్థులు ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితిలో వస్తాయని సిబిఎస్ నిబంధన ప్రకారమే గ్యాస్ గోడలు కానీ పెట్రోల్ బంకులు కానీ ఉన్నటువంటి ప్రాంతానికి రెండు కిలోమీటర్ల దూరంలో పాఠశాలలు కళాశాలలో ఉండాలని ఆ నిబంధనను తుంగలో తొక్కి గ్యాస్ గోడెంకు పెట్రోల్ బంకుకు ఒక చిన్న గోడ మాత్రమే అడ్డమున్న చోట ఎడిఫై స్కూల్ నిర్మాణం ఉ ందని అటువంటి చోట విద్యార్థుల ను చేర్పించడం కూడా ప్రమాదకర మైనటువంటి విషయమై తల్లిదం డ్రులు కూడా మీ పిల్లల ప్రాణాలను మీరు కాపాడుకునే విధంగా ఉ ండాలని డబ్బులు ఎక్కువ కట్టినంత మాత్రాన చదువులు బంగారు లెక్క వస్తాయన్న ఉద్దేశంతోటి పిల్లల ప్రాణాలు కూడా పణంగా పెడుతున్నారని అటువంటి గ్యాస్ గోడౌన్ లోన ఏదన్న గ్యాస్ లీక్ అయితే మీ పిల్లల ప్రాణాలు కూడా పోతాయని ఇప్పటినుంచి అయినా సరే ప్రతి తల్లిదండ్రులు మేలుకోవాలని అదేవిధంగా చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకునే చందంగా కాకుండా పిల్లల ప్రాణాలు పోకముందుకే ఎడిఫై పాఠశాల గుర్తింపు రద్దుచేసి పాఠశాలను తొలగించాలని నిబంధనలకు విరుద్ధంగా ఉండే జీరో క్లాసు కూడా 80000 ,90000 ఇలా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి జలకల్లా రక్తం తాగుతున్నారని అంత కట్టినా కూడా విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేదని వారు అన్నారు ధర్నా నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం నాయకుల పైన పాఠశాల యాజమా న్యం తురుసుగా ప్రవర్తించడం దాడి చేయడానికి రావడం సిగ్గుచేటైన విషయమని దీన్ని వామపక్ష విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తూ ఉ న్నామని విద్యార్థి సంఘాల పట్ల కూడా అనుచితంగా వ్యాఖ్యలు చేస్తూ దౌర్జన్యం చేసినటువంటి స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు బనాయించాలని వారు డిమాండ్ చేశారు పాఠశాల యాజమాన్యం కు విద్యార్థి సంఘాలకు జరిగిన గొడవలో పాఠశాలలోని ఫర్నిచర్స్ ధ్వంసం కావడం జరిగిందని ఇకనైనా కూడా అధికారులు మేలుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని కలెక్టర్ గారికి కూడా ఫిర్యాదు చేస్తామని వారు పాఠశాల యాజమాన్యం మీద హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి .మునిస్వామి నగర కోశాధికారి అశోకు నగర ఉపాధ్యక్షులు మధు నాయకులు నవనీత్ నాగరాముడు మహేష్ మౌనేష పిడి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ నాయకులు షేక్షా ప్రశాంత్ వీరేశ్ తదితరులు పాల్గొన్నారు

## అమావాస్య పర్వదినం నాడు పకీరు సాహెబ్ లకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన డా. ఆకుమళ్ళ. నాని



విజయవాడ: ప్రజాపాలన ప్రతినిధి: పటమట, పంట కాల్వ రోడ్డు నందు విజయవాడ హౌసింగ్ ఎస్టేట్ కంపెనీ చైర్మన్ మరియూ ఉ భయ రాష్ట్రాల యం.బి.సి గౌరవ అధ్యక్షులు డా.ఆకుమళ్ళ.నాని అమావాస్య పర్వదినం నాడు పకీరు సాహెబ్ లు కొంత మంది కి ,నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది .డా. ఆకుమళ్ళ.నాని గారు మాట్లాడుతు ఈ రోజు అమావాస్య పర్వదినం నాడు కొంత మంది పకీరు సాహెబ్ లకు మా ఆఫీసు వద్ద వారి కి సంతృప్తి గా అన్న సంతర్పణ చేసి వారి కి నూతన వస్త్రాలు సమర్పించి వారి ఆశీస్సులు అందుకోవడం ఎంతో గర్వంగా సంతృప్తి గా ఉందని అన్నారు ప్రతి పేద కుటుంబానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు మా నాని సేవాదళ్ నుంచి ఇలాంటి సేవలను మరెన్నో ముందు ముందు కొనసాగిస్తామని తెలిపారు ఎల్లప్పుడూ పేద ప్రజల కళ్ళలో ఆనందం చూస్తే మాకు ఏంతో సంతోషం గర్వంగా ఉంటుంది ఇంకా ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఏంతో మంది పేదకుటుంబాలని అధుకొంటామని ప్రజా సేవ చేయడంలో ఉన్న ఆనందం మరెందులోను ఉండదని ప్రజలకు సేవ చేయడం నాకు ఎంతో గర్వంగాను సంతృప్తి ని కలిగిస్తుందనీడా.ఆకుమళ్ళ.నాని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు తాటికొండ .రంగ బాబు, మన ఆల్ క్యాస్ట్ మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇ బాదుల్లా,పద్మావతి, ఉమా, తదితరులు పాల్గొన్నారు

## కామవరపుకోట కిలారు ఫామ్స్ లో మే 24 న ఏలూరు జిల్లా మినీ మహానాడు: మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ



ఏలూరు ప్రజాపాలన ప్రతినిధి: పార్లమెంట్ జిల్లా మినీ మహానాడు ను చింతలపూడి నియోజకవర్గం, కామవరపుకోట మండలం, కామవరపుకోట గ్రామపంచాయతీ పరిధిలోని కిలారు ఫామ్స్ లో ఏలూరు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు గారి అధ్యక్షతన ఈనెల 24 బుధవారం సాయంత్రం 4 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ తెలిపారు. ఈరోజు మినీ మహానాడు స్థల పరిశీలన నిమిత్తం కిలారు ఫామ్స్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మురళీ ప్రాంగణాన్ని పరిశీలించి వేదికను ఖరారు చేశారు. ఈ సందర్భంగా మురళీ మాట్లాడుతూ ఏలూరు పార్లమెంట్ పరిధిలోని అన్ని విభాగాల్లోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, అనుబంధ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు అందరూ పెద్ద ఎత్తున మినీ మహానాడు కి హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిలారు సత్యనారాయణ,చింతలపూడి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు జుజ్జూరి బాబ్జి, బొమ్మాజి అనిల్, సిరిగి బత్తుల నాగరాజు, పసుమర్తి పార్థసారథి బాబు, గోరింక దాసు, మెరుగు సుందర్రావు, బేతిన వెంకట్రావు, కంటమనేని అంజి మూర్తి, బొబ్బిలి డాన్ దివాకర్, డోలా విజయ్, మాన్యం దుర్గారావు,కొయ్యగూర వెంకటేష్, పాకలపాటి రవి, పెనుమాల కిరణ్, పరసా శ్రీను, చలింత రాజుల నవీన్, ముప్పానేని మధు, బొల్లు బోయిన కళ్యాణం, కటికర్ల నాని, స్వీట్ పండు, నిట్ట అంజి తదితరులు పాల్గొన్నారు.

## యన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో U/ s 144 (2) Cr.P.C క్రింద నిషేధాజ్ఞలు అమలు



యన్.టి.ఆర్.జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రజా జీవనానికి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు అలాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా మరియు సజావుగా శాంతిభద్రతలు కాపాడటానికి పోలీస్ కమీషనర్ మరియు మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ది.21.05.2023వ తేదీ నుండి ది.09.07.2023వ తేదీ వరకు 50 రోజుల పాటు %ఖ/o% 144 (2)సి.ఆర్.పి.సి . క్రింద నిషేధాజ్ఞలు విధించడం జరిగింది.నిషేధాజ్ఞలు అమలులో ఉన్న సమయంలో పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ఇబ్రహింపట్నం, భవానిపురం, వన్ టౌన్, టూటౌన్, ఎన్.ఎన్.పురం, ఏ.ఎస్.నగర్, నున్న, గవర్నర్ పేట, సూర్యారావు పేట, కృష్ణలంక, మాచవరం, గుణదల మరియు పటమట పోలీస్ స్టేషన్ల పరిధిలో నలుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం బహిరంగ ప్రదేశాలలో గుమిగూడరాదు, కర్రలు,రాళ్ళు మరియు యితర మారణాయుధాలు పట్టుకుని తిరగరాదు. ఈ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొనబడను.

## మీరు వాలంటీర్లు కాదు సంక్షేమ సేవకులు: పర్యాటక శాఖ మంత్రి రోజా




తిరుపతి జిల్లా : ప్రజాపాలన ప్రతినిధి: తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ ఆడిటోరియంలో వాలింటీర్లకు వందనం కార్యక్రమానికి హాజరైన మంత్రి రోజా, కలెక్టర్ వెంకట రమణా రెడ్డి, కమిషనర్ హరిత.దేశమే గర్వించే విధంగా ఆంధ్ర ప్రదేశ్ వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చారని తెలిపారు.సూర్యుడి కంటే ముందుగా వాలింటీర్లు వృద్ధులు, వికలాంగులు, వితంతువుల ఇళ్లకు వెళ్లి ఫించన్లు అందచేస్తున్నారన్నారు.ప్రతిపక్ష పార్టీలు వాలంటీర్లు అంటే మూటలు మోసా వాళ్ళా అంటూ యద్దేవా చేసిన వారి ముందు మీరు పని తీరుతో వారికి చెంప చెల్లుమనిపించేలా చేశారన్నారు.దేశంలో ఏ రాష్ట్రం కూడా కరోనా సమయంలో సేవ చేయని విధంగా వాలంటీర్లు సేవ చేశారన్నారు.లంచం అనే మాట లేకుండా వారి ఇంటి వద్దకే వెళ్ళి వారి సమస్యను తీరుస్తున్నారన్నారు.జగనన్న సైనికులుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా మీరు నిలిచారన్నారు.

## సింహచలపతి మృతికి సంతాపం



సోంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాంగ్రెస్ వాది సీనియర్ రాజకీయ విశ్లేసకుడు సోంపేట మండలం పాలవలస గ్రామానికి చెందినవ సింహచలపతి మృతికి సంతాపంగా రాష్ట్ర ఫెడ్డీక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్ట్ రెడ్డి, అఖిలభారత బి.సి.వెల్ఫేర్ అసోసియాన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి బీన.డిల్లిరావు శుక్రవారం నాడు ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.సింహచలపతి మజ్జి తులసీదాసు ప్రియ శిస్యుడే కాకుండా,వై..ఎస్.రాజశేఖరరెడ్డి,ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి కూడా అత్యంత సన్నిహితుడని,వారు ఈ ప్రాంత పాద యాత్రలో సంపూర్ణ మద్దతు నిచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమములో సంఘ సేవకుడు పల్లి. హరిశ్చంద్రరావు,భగవాన్ మహంతి,నరేంద్రపతి,ఆనంద్ పతి తదితరులు పాల్గొని తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచారు.

## ఆసుపత్రుల బకాయిలు చెల్లించి ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగేలా చూడాలి

సిపిఐ (యంయల్) ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్.



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలన్నీ చెల్లించి ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగేలా చూడాలని సిపిఐ ( యంయల్) ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు. ఈమెరకు శుక్రవారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. బకాయిల విడుదల విషయంలో ఏపీ సర్కార్ ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో ఈ సేవలు నిలిపి వేస్తున్నట్లు ఆసుపత్రుల అసోసియేషన్ తెలిపిందన్నారు. దీంతో మే 19వ తేదీ నుండి అన్నీ సేవలు నిలిపివేస్తున్నట్లు ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల నెట్వర్క్ ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చిందన్నారు. అసోసియేషన్ లెక్కల ప్రకారం ప్రభుత్వ బకాయిలు 2 వేల కోట్లకు పైగా వున్నట్లు తెలుస్తోందన్నారు. ఇలాంటి సందర్భంలో ఆరోగ్యశ్రీ సేవలు అందించడం తమ వల్ల కాదని అసోసియేషన్ తేల్చి చెప్పిందని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే రేపటి నుండి ఏపీలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోనున్నాయన్నారు. దీంతో సామాన్య ప్రజలకు ఇబ్బందులు తప్పని పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించడానికి తక్షణమే సీఎం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలన్నారు. సామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మాస్ మహారాజా రవితేజ కోసం కార్తీ!





మాస్ మహారాజా రవితేజ పాన్ ఇండియన్ సినిమా టైగర్ నాగేశ్వరరావు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మే 24న గ్రాండ్‌గా ఆవిష్కరించనున్నారు. 5 భాషల్లో ఐదుగురు స్టార్ హీరోలు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయనున్నారు. కన్నడ, మలయాళం పోస్టర్‌లను శివరాజ్‌కుమార్, దుల్కర్ సల్మాన్ విడుదల చేస్తారని ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. ఇప్పుడు తమిళ పోస్టర్‌ను హీరో కార్తీ విడుదల చేస్తారని అధికారికంగా ప్రకటించారు. గమనించదగ్గ విషయం ఏమిటంటే, రవితేజ యొక్క బ్లాక్ బస్టర్ విక్రమార్కుడు యొక్క తమిళ రీమేక్ సిరుత్తైలో కార్తీ నటించాడు. తెలుగు, హిందీ పోస్టర్లను ఎవరు విడుదల చేస్తారు? అన్నది తెలియాలంటే మరికొంత కాలం ఆగాల్సిందే. వంశీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నూపూర్ సనన్ మరియు గాయత్రి భరద్వాజ్ కథానాయికలుగా నటించారు. అనుపమ్ ఖేర్, రేణు దేశాయ్, జిషు సేన్‌గుప్తా కీలక పాత్రలు పోషిస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ స్వరాలు సమకూరుస్తున్నారు.

# అఖిల్ 'ఏజెంట్' ఓటీటీ షాక్



అక్కినేని అఖిల్ హీరోగా సురేందర్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన 'ఏజెంట్' సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చిన విషయం తెల్సిందే. దాదాపుగా రూ.80 కోట్ల బడ్జెట్ తో రూపొందిన ఏజెంట్ సినిమా కనీసం 20 కోట్ల వసూళ్లను కూడా రాబట్టలేక పోయింది. బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా నిలిచిన ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ కు సిద్ధం అయ్యింది.సోనీ లివ్ ఈ సినిమాను స్ట్రీమింగ్ చేసేందుకు గాను ఓటీటీ హక్కులను కొనుగోలు చేయడం జరిగింది. సినిమా థియేటర్ల వద్ద ఎలాగూ ప్రభావం చూపించలేక పోయింది.దాంతో సినిమా ను ఓటీటీ లో అయినా వెంటనే విడుదల చేయాలని మేకర్స్ భావించారు. అందులో భాగంగానే ఈనెల 19వ తారీఖున అంటే నేటి నుండి స్ట్రీమింగ్ అవ్వాల్సి ఉంది.ఏజెంట్ సినిమా సోనీ లివ్ లో స్ట్రీమింగ్ అవ్వలేదు. దాంతో అఖిల్ అభిమానులతో పాటు సినిమాను ఓటీటీ లో చూడాలని ఎదురు చూస్తున్న వారు సోనీ లివ్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో సోనీ లివ్ ను ట్రోల్స్ చేస్తున్న వారు కూడా ఉన్నారు.సినిమా ఎలాగూ పోయింది కనుక థియేటర్ లో చూసేందుకు ఆసక్తి చూపించలేదు. కానీ ఓటీటీ స్ట్రీమింగ్ కోసం వారు ఎదురు చూస్తున్నారు. ఈ రోజు స్ట్రీమింగ్ అవుతుందని ఎదురు చూసిన వారికి షాక్ ఇచ్చిన సోనీ లివ్ కొత్త స్ట్రీమింగ్ తేదీని ఎప్పుడు ప్రకటిస్తుందో చూడాలి. ఏజెంట్ సినిమా లో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్రలో నటించిన విషయం తెల్సిందే. ఇక హీరోయిన్ గా సాక్షి వైద్య నటించింది. అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంటుందనే ఉద్దేశ్యంతో సినిమాను అనిల్ సుంకర భారీ బడ్జెట్ తో నిర్మించాడు. సినిమా షూటింగ్ మొదలు అయ్యే సమయంలో బౌండెడ్ స్క్రిప్ట్ లేదని అందుకే సినిమా ఫ్లాప్ అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# జక్కన్న తండ్రి విజయేంద్ర ప్రసాద్ 'బ్రహ్మపుత్ర'




టాలీవుడ్ జక్కన్న రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ గత కొన్ని రోజులుగా ఎస్ఎస్ఎంబి 29 సినిమా స్క్రిప్ట్ పనిలో బిజీగా ఉన్నాడు. ఒక వైపు మహేష్ బాబు - రాజమౌళి కాంబో సినిమా కోసం స్క్రిప్ట్ రెడీ చేస్తూనే మరో వైపు మరి కొన్ని సినిమాల కోసం కథలు రాస్తూ.. మరో వైపు నవల కూడా రాస్తూ విజయేంద్ర ప్రసాద్ బిజీ బిజీగా ఉన్నారు. 17వ శతాబ్దపు జనరల్ లచిత్ బోర్ఫుకాన్ స్టోరీని 'బ్రహ్మపుత్ర : ది అహోం సన్ రైజెస్' అనే టైటిల్ తో నవల రూపంలో విజయేంద్ర ప్రసాద్ తీసుకు రాబోతున్నారు.ఈ నవలను నేవల్ ఆఫీసర్ కుల్ ప్రీత్ యాదవ్ తో కలిసి విజయేంద్ర ప్రసాద్ ఈ నవల పూర్తి చేస్తున్నారు. మే 30వ తారీకు ఈ నవల విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.రాజ్యసభ సభ్యుడు అయిన విజయేంద్ర ప్రసాద్ గతంలో పలు చారిత్రాత్మక నేపథ్యం ఉన్న కథలను రాయడం జరిగింది.ఇప్పుడు లచిత్ బోర్ఫుకాన్ గురించి నవలగా జనాల ముందుకు తీసుకు వచ్చేందుకు సిద్ధం అయ్యాడు. అహోం రాజ్యాన్ని పాలించిన స్వర్గదేవ్ జయధ్వజ సింఘా కుమార్తె అయిన యువరాణి పద్మిని తో లచిత్ ప్రేమలో పడతాడు. లచిత్.. పద్మిని ప్రేమ గురించిన సంఘటనలు ఆ తర్వాత జరిగే పరిణామాలతో 'బ్రహ్మపుత్ర' నవల ఉంటుందని తెలుస్తోంది. ఈ నవల రాయడంలో కుల్ ప్రీత్ యాదవ్ యొక్క సహకారం చాలా ఉంది అంటూ విజయేంద్ర ప్రసాద్ సన్నిహితుల వద్ద పేర్కొన్నారు. ఈ నవల ఒక సంచలనంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# సీతారామం డైరెక్టర్.. ప్రభాస్ న్యూ కండిషన్?



ప్రస్తుతం టాలీవుడ్లో ఉన్న స్టార్ హీరోలు అందరిలోనూ వరుస పెట్టి సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడుపుతోన్నది మాత్రం యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్ అనే చెప్పాలి. అంతలా అతడు ఏకకాలంలో నాలుగైదు పాన్ ఇండియా ప్రాజెక్టులను చేతిలో పెట్టుకుని హవాను చూపిస్తోన్నాడు. దీంతో ఏమాత్రం తీరక లేకుండా ఒక దాని తర్వాత ఒక మూవీ షూట్లలో పాల్గొంటున్నాడు. ఇవ్వటికే 'ఆదిపురుష్'మూవీని పూర్తి చేసుకున్న పాన్ ఇండియా స్టార్ ప్రభాస్.. ప్రస్తుతం 'సలార్' 'ప్రాజెక్టు కె' 'స్పిరిట్'తో పాటు మారుతి దర్శకత్వంలో ఓ సినిమాను కూడా చేస్తోన్నాడు. ఇవి కాకుండానే బాలీవుడ్ డైరెక్టర్స్ తోను ప్రాజెక్టులను ఓకే చేసుకున్నాడు. ఇన్ని సినిమాల లైనప్ ఉన్నప్పటికీ ప్రభాస్ మరిన్ని కథలను వింటూనే ఉన్నాడు.యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్ ఇటీవలే మరో తెలుగు డైరెక్టర్తో కథాపరమైన చర్చలు జరిపినట్లు ఓ న్యూస్ వైరల్ అయిన విషయం తెలిసిందే. అతడు ఎవరో కాదు.. 'సీతా రామం'తో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న హను రాఘవపూడి. ఈ దర్శకుడు ఇప్పటికే ప్రభాస్కు కొన్ని కథలను వినిపించాడు. అందులో ఒక లవ్ స్టోరీ అతడికి బాగా నచ్చడంతో పూర్తి స్క్రిప్ట్ రెడీ చేయమని చెప్పాడని టాక్.ప్రభాస్ ఒప్పుకున్నాడు కానీ కంప్లీట్ గా బౌండెడ్ స్క్రిప్ట్ సెట్ చేయాలి అని చెప్పాడట. మొత్తం సీన్ టూ సీన్ పేపరు మీద పడిన తరువాతనే మరోసారి చర్చిద్దామని అన్నారట. ఇక ప్రభాస్ అలా చెప్పగానే వెంటనే హను రాఘవపూడి ఆ లవ్ స్టోరీని తీర్చిదిద్దే పనిలో మునిగిపోయాడని తెలిసింది. ఇప్పటి వరకూ టాలీవుడ్లో రాని కొత్త పాయింట్ను ఇందులో చూపించబోతున్నారట. అలాగే ప్రభాస్ కూడా గతంలో ఎన్నడూ చేయని పాత్రను ఇందులో చేయబోతున్నాడట. మరీ ముఖ్యంగా ఈ చిత్రంలో అతడు ఎంతో డిఫరెంట్గా కనిపిస్తాడని సమాచారం.హను రాఘవపూడి - ప్రభాస్ కాంబోలో రాబోయే సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తుందని తెలిసిందే. ఇప్పటికే నిర్మాతలు అటు హీరోకు ఇటు డైరెక్టర్కు అడ్వాన్సు కూడా ఇచ్చేశారని సమాచారం.ప్రీ ప్రొడక్షన్ పనులు మొత్తం పూర్తైన వెంటనే ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటనను ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా అక్టోబర్లో అనౌన్స్ చేస్తారని తాజాగా ఓ న్యూస్ బయటకు వచ్చింది.

# నా టైటిల్ దేవర కొట్టేశారు అంటున్న బండ్ల గణేష్!



టాలీవుడ్ లో నటుడు నుండి, నిర్మాత మారిన వారిలో బండ్ల గణేష్ ఒకరు. పలు సక్సెస్ ఫుల్ చిత్రాలను నిర్మించిన బండ్ల గణేష్, తాజాగా సోషల్ మీడియా లో పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేవర అనే టైటిల్ ను తాను రిజిష్టర్ చేసుకున్నది అని, తను మర్చిపోవడం వల్ల టైటిల్ ను కొట్టేశారు అంటూ చెప్పుకొచ్చారు. మరొక ట్వీట్ లో నాకేం ప్రాబ్లం లేదు బ్రదర్, ఇది మన యంగ్ టైగర్ సినిమాకే కదా, ఆయన కూడా నాకు దేవరే అని అన్నారు.కొరటాల శివ దర్శకత్వం లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా ఔట్ అండ్ ఔట్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ తెరకెక్కుతున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ చిత్రం కి దేవర అనే టైటిల్ ఆల్మోస్ట్ ఫిక్స్ అయ్యింది అని సోషల్ మీడియాలో బజ్ ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు బండ్ల గణేష్ చేసిన వ్యాఖ్యలతో ఎన్టీఆర్ 30 వ సినిమాకి ఇదే టైటిల్ అని తెలుస్తోంది.

# గోల్డెన్ గ్లోబ్ లిస్టు లో ప్రభాస్..!




గోల్డెన్ గ్లోబ్స్ ప్రఖ్యాత అంతర్జాతీయ చలన చిత్ర అవార్డుల గుర్తింపు పొందిన అవుట్ లెట్ లలో ఒకటి. అయితే దర్శకధీరుడు రాజమౌళి.. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ల కాంబోలో వచ్చిన ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు పాట బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ సాంగ్ విభాగంలో గోల్డెన్ గ్లోబ్ అవార్డును గెలుచుకున్న విషయం అందరికీ తెలిసిందే.అయితే తాజాగా ఈ గోల్డెన్ గ్లోబ్ సంస్థ తన పోర్టల్ లో తెలుగు సినిమా గురించి ఓ ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. అందులో తెలుగు సినిమా రంగం టాలెంట్ గురించి సూపర్ డూపర్ హిట్టు కొట్టిన పలు సినిమాలు గురించి చర్చించింది.ఇందులో అద్భుతమైన చిత్రాలు బాక్సాఫీసు వద్ద భారీ ప్రభంజనాన్ని సృష్టించిన సినిమాలు గురించి కూడా వివరించింది. అయితే అనుకోకుండా ఈ జాబితాలో మూడు చిత్రాలను కల్గి ఉన్న ఏకైక హీరో ప్రభాస్ మాత్రమే.దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి బాహుబలి 2 చిత్రాలతో పాటు సుజీత్ దర్శకత్వం వహించిన సాహో సినిమా కూడా ఇందులో ఉంది. మూడు సినిమాలతో గోల్డెన్ గ్లోబ్ లిస్టులో స్థానం దక్కించుకున్నందున ప్రభాస్ ఫ్యాన్స్ తెగ ఖుషీ అవుతున్నారు.తమ అభిమాన హీరో చిత్రాల వల్ల తెలుగు సినిమా స్థాయి మరింత పెరిగిందంటూ చెప్పుకొస్తున్నారు. అలాగే రాజమౌళి దర్శకత్వం వహించిన పలు సినిమాలు కూడా గోల్డెన్ గ్లోబ్ లిస్టులో స్థానం దక్కించుకున్నాయి.ముఖ్యంగా బాహుబలి బాహుబలి-2 చిత్రాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఆర్ఆర్ఆర్ సినిమాను కూడా ఆయనే తెరకెక్కించిన విషయం అందరికీ తెలిసిందే. ప్రభాస్ తో పాటు రాజమౌళి వల్ల కూడా తెలుగు సినీ రంగం టాలెంట్ ప్రపంచ వ్యాప్తం అయిందని తెలుస్తోంది. ఈ క్రమంలోనే ప్రభాస్ రాజమౌళిలపై గోల్డెన్ గ్లోబ్ సంస్థ ప్రశంసల వర్షం కురిపించింది.ఈ విషయం తెలుసుకున్నప్పటి నుంచి అటు ప్రబాస్ ఫ్యాన్స్ ఇటు రాజమౌళి అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇదే టాలెంట్ తో మరిన్ని చిత్రాలు చేసి టాలీవుడ్ టాలెంట్ ను విశ్వవ్యాప్తం చేయాలని కోరుతున్నారు. హాలీవుడ్ సినిమాలను మించి పోయేలా చిత్రాలు తీస్తూ.. అందరికీ షాక్ ఇవ్వాలని కోరుతున్నారు. చూడాలి మరి ఏం జరగనుందో.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com